WWW.KALAMNIGHA.COM

కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ గురువారం 8 మే 2025

సంపుటి: 15, సంచిక: 31, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## ఆపరేషన్ సిందూర్‌కు పవన్ సెల్యూట్

ఉగ్రవాదం అంతానికి మోడీకి అండగా నిలుద్దాం



2



## ఆపరేషన్ సిందూర్ వివరాలు వెల్లడించిన మహిళా అధికారులు

న్యూఢిల్లీ మే 7 (నిఘా న్యూస్): భారత సాయుధ దళాలకు చెందిన ఇద్దరు సీనియర్ ..మిగతా 2లో

# పహెల్గామ్ ప్రతీకారం తీరింది



### పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాల కూల్చివేత

### ఆపరేషన్ సింధూర్ దేశ ప్రజలకు గర్వకారణం

### కేబినేట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ

న్యూఢిల్లీ మే7(నిఘా న్యూస్): పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు- తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా ..మిగతా 2లో

# మట్టిలో కలిసిన మసూద్ కుటుంబం

భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ ఘన విజయం భారత్ దాడిలో మసూద్ కుటుంబ సభ్యులు పదిమంది మృతి



2



2

## పాక్ కాల్పుల్లో 15 మంది పౌరుల మృతి

ఆర్మీ సెలవులను రద్దు చేసిన రక్షణశాఖ



2

## దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

ఈ నెల 10 వరకు విమాన రాకపోకలపై నిషేధం

విమానాలను రద్దు చేసిన విమానయాన సంస్థలు

# ఆపరేషన్ సిందూర్

## పహెల్గామ్ మృతులకు... నిజమైన నివాళి




- సైన్యానికి సంఘీ భావంగా నేడు భారీ ర్యాలీ
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రుల్లో మందుల నిల్వలు, రక్త నిల్వలు సిద్ధం చేసుకోండి
- అక్రమంగా నివసిస్తున్న విదేశీయులను అదుపులోకి తీసుకోండి
- ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ అత్యవసర సమావేశం

హైదరాబాద్ మే 7(నిఘా న్యూస్): 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ..మిగతా 2లో

## భారత్ ధ్వంసం చేసిన ఉగ్ర స్థావరాలు

2




## రెచ్చగొడితే... దీటుగా బదులిస్తాం

### భారత్‌తో ఉద్రిక్తతలు తగ్గాలన్నదే మా లక్ష్యం

### పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్

ఇస్లామాబాద్ మే 7(నిఘా న్యూస్): భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తలను తగ్గించేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి నుంచి బయటపడాలని భారత్ ఆశిస్తే, ఆ దిశగా చర్యలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో పాటు పీవోకే లోని ఉగ్ర స్థావరాలను భారత్ నేలమట్టం చేసిన తర్వాత ఖవాజా స్పందించారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పాకిస్థాన్ విద్వేషాన్ని ఉసిగొల్పదని, కానీ ఒకవేళ రెచ్చగొడితే మాత్రం బదులిస్తామని ఆయన అన్నారు. భారత్‌పై ఎటువంటి చర్యలు తీసుకోబమని గత రెండు వారాల నుంచి స్పష్టం చేస్తున్నామని ..మిగతా 2లో



## ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీఎం చంద్రబాబు సమీక్ష

2



## వచ్చే ఏడాది వైసిపి ప్లీనరీ

### గ్రామ స్థాయిలో బూత్ కమిటీలపై ప్రత్యేక దృష్టి

### పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు జగన్ ఆదేశం

అమరావతి మే 7 (నిఘా న్యూస్): మీరంతా సమర్థులని భావించి ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. జిల్లాస్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారని, రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు పరిశీలకులు పనిచేస్తారన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైఎస్ జగన్ ఆదేశించారు. బుధవారం వైసీపీ పార్లమెంటు నియోజకవర్గాల ..మిగతా 2లో

## కర్రెగుట్టల్లో... 26 మంది మావోల హతం



రాయపూర్ మే 7(నిఘా న్యూస్): తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడిరచాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల ..మిగతా 2లో

## అక్రమ నీటి వాడకాన్ని అరికట్టేందుకు... టెలిమెట్రీ ఏర్పాటు చేయాలి

పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి

కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్



2



## ఓ వైపు ఆపరేషన్... మరోవైపు మాక్ డ్రిల్

### దేశవ్యాప్తంగా అప్రమత్తమైన ప్రజలు

న్యూఢిల్లీ మే 7 (నిఘా న్యూస్): పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్న వేళ... 'ఆపరేషన్ సిందూర్'పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తాము దాడులు చేస్తామని ప్రేలాపనలు పేలుతోంది. మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్స్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోమ్‌గార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్ఎస్ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజ్‌లు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి.



## కర్రెగుట్టల్లో... 26 మంది మావోల హతం

మొదటి పేజీ తరువాయి...

సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే 47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

## ఆపరేషన్ సిందూర్ వివరాలు వెల్లడించిన మహిళా అధికారులు

మొదటి పేజీ తరువాయి...

మహిళా అధికారులు- వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కల్నల్ సోఫియా ఖురేషి ఆపరేషన్ సింధూర్ గురించి సంయుక్తంగా మీడియాకు వివరించారు. భారత సైన్యం కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్ ఆఫీసర్ కల్నల్ సోఫియా ఖురేషి బహుళజాతి సైనిక విన్యాసాలలో భారత సైనిక దళానికి నాయకత్వం వహించిన మొదటి మహిళా అధికారిణిగా గుర్తింపు పొందారు. వింగ్ కమాండర్ సింగ్ 2,500 కంటే ఎక్కువ గంటలు విమాన ప్రయాణాన్ని నమోదు చేసిన మొదటి మహిళ.

## రెచ్చగొడితే... ధీటుగా బదులిస్తాం

మొదటి పేజీ తరువాయి...

ఒకవేళ తమపై దాడి జరిగితే మాత్రం, ప్రతిస్పందిస్తామని ఆయన అన్నారు. ఒకవేళ ఇండియా వెనకడుగు వేయాలని భావిస్తే, ప్రస్తుత పరిస్థితిని శాంతింప చేసేందుకు పూర్తిగా ప్రయత్నిస్తామన్నారు. రెండు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు నిర్వహించే అంశం గురించి ఆయన స్పందించలేదు.



## ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి మే 7 (నిఘా న్యూస్):** ఆపరేషన్ సిందూర్ అనంతర పరిణామాలు, సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతిలో సమీక్ష నిర్వహించారు. నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ అధికారులతో బాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ సమావేశంలో పాల్గొన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్, వైద్య ఆరోగ్య, పర్యాటక, దేవదాయ, రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు. ఇక, ఆన్ లైన్ విధానంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రైల్వే, ఇండియన్ ఆర్మీ, నావీ, ఎయిర్ ఫోర్స్, సిఐఎస్ఎఫ్ అధికారులు రివ్యూకు హాజరయ్యారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, సన్నద్ధతపై చర్చించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ, పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించడం పై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి అంశాలపై ఈ సమావేశంలో సమీక్ష జరిపారు.

## మట్టిలో కలిసిన మసూద్ కుటుంబం

**భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ ఘన విజయం**

**భారత్ దాడిలో మసూద్ కుటుంబ సభ్యులు పదిమంది మృతి**

**న్యూఢిల్లీ మే 7(నిఘా న్యూస్):** పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్, పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని నేలమట్టం చేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్ లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు సమాచారం. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మసూద్ అజార్ సోదరి ఆమె భర్త, మసూద్ మేనల్లుడు-అతడి భార్య, మేనకోడలు, ఐదుగురు చిన్నారులు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈమేరకు జైషే వర్గాలను ఉటంకిస్తూ ఆ కథనాలు పేర్కొన్నాయి. వీరితో పాటు అజార్ అత్యంత సన్నిహితులు నలుగురు మరణించినట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటనేదీ లేదు. భారత్ జరిపిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్ లోని మర్కజ్ సుబాన్‌పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే పథక రచన చేశారు. మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబ సభ్యులు కూడా దీనిలోనే ఉంటున్నట్లు సమాచారం. దాదాపు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. బుధవారం తెల్లవారుజామున పాకిస్తాన్, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు దాడులు నిర్వహించాయి. భారత సైన్యం జరిపిన దాడుల్లో తన కుటుంబానికి చెందిన 10 మంది సభ్యులు సహా మరో నలుగురు సహాయకులు మరణించారని జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ చెప్పారని బీబీసీ ఉర్దూ కథనాలు ప్రచురించింది. ఇక, పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని జైష్, లష్కరే తొయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లతో సంబంధం ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై బుధవారం తెల్లవారుజామున 1.05 గంటలకు భారత్ దాడి చేసింది.

# ఆపరేషన్ సిందూర్

మొదటి పేజీ తరువాయి...



ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటల కు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

### భారత్ ధ్వంసం చేసిన ఉగ్ర స్థావరాలు

- అంతర్జాతీయ సరిహద్దుకు 100 కి.మీ లోపు ఉన్న స్థావరాలపై టార్గెట్ చేసిన భారత్
- అంతర్జాతీయ సరిహద్దుకు 100 కి.మీ దూరంలో ఉన్న బహవల్‌పూర్‌లో ఉన్న జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం
- మురిద్కే, సాంబా ఎదురుగా సరిహద్దుకు 30 కి.మీ దూరంలో ఉన్న లష్కరే క్యాంప్
- సరిహద్దు నియంత్రణ రేఖ పూంఛ్-రాజౌరీకి 35 కి.మీ దూరంలో ఉన్న గుల్పూర్
- పాక్ ఆక్రమిత జమ్మూకశ్మీర్‌లోని తంగ్ధర్ సెక్టార్ లోపల 30కి.మీ పరిధిలో ఉన్న సవాయ్ లష్కరే క్యాంప్
- జేఎం లాంచ్‌ప్యాడ్ బిలాల్ క్యాంప్
- రాజౌరీకి ఎదురుగా నియంత్రణ రేఖకు 15 కి.మీ.ల దూరంలో ఉన్న జేఎం లాంచ్‌ప్యాడ్ బిలాల్ క్యాంప్.
- రాజౌరీకి ఎదురుగా నియంత్రణ రేఖకు 10.కి.మీ పరిధిలో ఉన్న బర్నాలా క్యాంప్.
- సాంబా-కతువా ఎదురుగా అంతర్జాతీయ సరిహద్దుకు 8కి.మీ దూరంలో ఉన్న సర్జల్ క్యాంప్. ఇది జేఎంకు ఒక క్యాంప్.
- అంతర్జాతీయ సరిహద్దు కు 15 కిమీ దూరంలో సియాల్‌కోట్ సమీపంలో ఉన్న హెచ్ఎం శిక్షణా శిబిరం మెహమూనా క్యాంప్.



## పాక్ కాల్పుల్లో 15 మంది పౌరుల మృతి

**ఆర్మీ సెలవులను రద్దు చేసిన రక్షణశాఖ**

**న్యూఢిల్లీ మే 7(నిఘా న్యూస్):** పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిపై భారత బలగాలు దీటుగా స్పందించాయి. 'ఆపరేషన్ సిందూర్' పేరిట తొమ్మిది ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడ్డారు. ఈ దాడి తర్వాత కూడా పాక్ రేంజర్లు విచక్షణారహితంగా కాల్పులు జరుపుతున్నారు. బుధవారం కూడా పాక్ రేంజర్లు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 15 మంది భారత పౌరులు మృతి చెందగా 43 మంది గాయపడినట్లు భారత ఆర్మీ వెల్లడిరచింది. పూంఛ్, తంగ్ధర్ సెక్టార్లలో గత రాత్రి నుంచి పాక్ బలగాల కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొంది. సాధారణ నివాస ప్రాంతాలే లక్ష్యంగా పాక్ బలగాల కాల్పులకు పాల్పడుతోంది. ఈ తరుణంలో కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెలవులో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించాలని పారా మిలిటరీ బలగాలకు అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. గత నెలలో విహార యాత్రకు వెళ్లిన పర్యాటకులపై పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది ప్రాణాలు తీశారు. అప్పటినుంచే పాకిస్థాన్‌పై అన్నివైపులా భారత్ ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించింది. ఇప్పుడు ఉగ్రస్థావరాలపై భారత సైన్యం దాడి చేయడంతో దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఉగ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పారంటూ కేంద్ర ప్రభుత్వాన్ని, భద్రతా బలగాలను ప్రశంసిస్తున్నారు.

## దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

**ఈ నెల 10 వరకు విమాన రాకపోకలపై నిషేధం**

**విమానాలను రద్దు చేసిన విమానయాన సంస్థలు**

**న్యూఢిల్లీ మే7(నిఘా న్యూస్):** పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడిరది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత గగనతలంలో కొంత మేర కేంద్రం ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పటికే అనేక విమాన సర్వీసులు రద్దయ్యాయి. బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేష్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నెల పదివారకు ఆయా విమానాశ్రయాల నుంచి రాకపోకలను నిషేధించారు. అలాగే విమానసర్వీసులను రద్దుచేశారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10వ తేదీ వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పుర్, కిషన్‌గఢ్, లేష్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడిరచింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు వెల్లడిరచింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది. ఎయిర్ ఇండియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. మే 10వ తేదీ ఉదయం వరకు శ్రీనగర్, జమ్మూ, లేహ్, జోధ్‌పూర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు వెల్లడిరచింది. ప్రయాణికులకు వన్-టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. స్పైస్‌జెట్, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమానాలు కూడా రద్దయ్యాయి.



## పహెల్గామ్ ప్రతీకారం తీరింది

మొదటి పేజీ తరువాయి...

చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడిరది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు. ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పెళ్లయిన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. -టెర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

## అక్రమ నీటి వాడకాన్ని అరికట్టేందుకు... టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి

**న్యూఢిల్లీ మే7(నిఘా న్యూస్):** కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్ఏ సూచించిందని చెప్పారు. అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు వెల్లడిరచారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



## వచ్చే ఏడాది వైసీపీ ప్లీనరీ

మొదటి పేజీ తరువాయి...

పరిశీలకులతో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. మీరంతా సమర్థులని భావించి మీకు ఈబాధ్యతలు అప్పగించడం జరిగింది. పార్టీ నిర్మాణంపై మీరు దృష్టిపెట్టాలి. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలి. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు సహాయ కారులుగా ఉంటారు. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు పరిశీలకులు పనిచేస్తారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడగలగాలి. మీరు పరిశీలకుడిగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఎంత మందిని ఎమ్మెల్యేలుగా గెలిపిస్తారనేది మీకు పరీక్ష. మీమీ పనితీరు ఆధారంగా మీకు మంచి పదవులు వస్తాయి. వచ్చే ఏడాది ప్లీనరీని నిర్వహిద్దాం, బ్రహ్మాండంగా ప్లీనరీని నిర్వహిద్దాం. బూత్ కమిటీ-లు పూర్తయ్యేసరికి పార్టీ నిర్మాణంలో దాదాపుగా 18 లక్షలమంది ఉంటారని వైఎస్ జగన్ చెప్పారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు, కనీస మద్దతు ధర అందడం లేదు. వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ సచివాలయంలో కనీస మద్దతు ధరలతో జాబితాను పెట్టేవాళ్లం. ఎంఎస్పీ కన్నా తక్కువ ధర వస్తే అప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునేది. పొగాకు విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేది. ప్రైవేటు కంపెనీలతో పోటీపడి వేలంలో పాల్గొన్నాం. రైతులను ఆదుకున్నాం. తెలంగాణతో సమాన స్థాయిలో ధర వచ్చేలా చూశాం. ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులను ముందుగా ఆదుకునే వాళ్లం. ధాన్యానానికి ఎంఎస్పీ ఇవ్వడమే కాదు, ఎంఎస్పీకి అదనంగా జీఎల్టీ కూడా ఇచ్చాం. వ్యవసాయరంగంపై ఇంత ఫోకస్ పెట్టిన ప్రభుత్వం మనదైతే, ఏ ఫోకస్ పెట్టని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. పంటలకు నష్టం వస్తే సీజన్ మగిసేలోగా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. మళ్లీ సీజన్‌లోగా పరిహారం ఇచ్చేవాళ్లం. క్రమం తప్పకుండా ఐదేళ్ల పాటు మనం రైతులకు పెట్టుబడి సహాయం అందించేవాళ్లమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు.

## ఆపరేషన్ సిందూర్‌కు పవన్ సెల్యూట్

**ఉగ్రవాదం అంతానికి మోడీకి అండగా నిలుద్దాం**

**హైదరాబాద్ మే7 (నిఘా న్యూస్):** పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా భారత బలగాలకు పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యలను పవన్ కల్యాణ్ ప్రశంసించారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోదీ చర్యలు అభినందనీయమని పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోదీ చేశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, ఉగ్రవాద చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సమయంలో మౌనంగా ఉండడం మంచిందని తెలిపాడు. అలాగే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు తప్పుడు పోస్టులు పెట్టే ఆకతాయిలకు వార్నింగ్ ఇచ్చాడు. సైన్యం యుద్ధం చేస్తున్న సమయంలో పౌరులుగా దేశ ప్రజలందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసేవారిని ఎదుర్కోవాలని, వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని, సైబర్ క్రైమ్ విభాగాలకు సమాచారం అందించి వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరైనా దేశ వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని, దేశంపై బయటి నుండి లేదా లోపలి నుండి ఎలాంటి దాడి జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు దేశ భద్రత గురించి అవగాహన లేకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన సూచించారు. దేశ సరిహద్దులను ఎలా కాపాడాలో వారికి తెలియదని, కాబట్టి జాతీయ భద్రత గురించి తెలియకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన అన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని పవన్ కల్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయన్నారు. పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ అన్నారు.

# తూప్రాన్‌లో విశ్వకవి ఠాగూర్ జయంతి వేడుకలు

### మన్యం వీరుడు అల్లూరికి నివాళులు



**తూప్రాన్, మే 7 (నిఘా న్యూస్):** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు విశ్వకవి రవీంద్ర నాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు తూప్రాన్ లోని శివ శివాని పంక్షన్ హాల్‌లో బుధవారం ఉదయం ఠాగూర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ రవీంద్ర నాథ్ ఠాగూర్ 7 మే 1861 న జన్మించి%–%7 ఆగస్టు 1941 వరకు జీవించి ఉన్నాడని అన్నారు. ఠాగూర్ బెంగాలీ బహుముఖ ప్రజ్ఞాశాలి, కవి, రచయిత, నాటక రచయిత, స్వరకర్త, తత్వవేత్త, సామాజిక సంస్కర్త, బెంగాల్ పునరుజ్జీవనోద్యమ నాయకుడు అని అన్నారు. ఆయన 19వ శతాబ్దపు చివరి , 20వ శతాబ్దపు ప్రారంభంలో సందర్భోచిత ఆధునిక వాదంతో బెంగాలీ సాహిత్యం, సంగీతాన్ని అలాగే భారతీయ కళను పునర్నిర్మించారని తెలిపారు. గీతాంజలి "లోతైన సున్నితమైన, తాజా అందమైన" కవిత్వ రచయిత. 1913లో ఠాగూర్ నోబెల్ బహుమతిని గెలుచుకున్న మొదటి యూరోపియన్ కాని వ్యక్తిగా, సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నారని అన్నారు. ఠాగూర్ కవితా గీతాలను ఆధ్యాత్మిక, పాదరస వాదంగా చూశారన్నారు. ఆయన రాసిన సొగసైన గద్య భారత ఉప ఖండంలో విస్తృతంగా ప్రాచుర్యం పొందాయన్నారు. ఆయన రాయల్ ఆసియాటిక్ సొసైటీలో సభ్యుడుగా పని చేశాడని తెలిపారు. ఠాగూర్‌ను గురుదేబ్, కోబిగురు, బిస్వోకోబి అనే సంజ్ఞామానం పిలుస్తారన్నారు. అనంతరం ఠాగూర్ యువసేన అధ్యక్షుడు చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్ మాట్లాడుతూ కలకత్తాకు చెందిన బెంగాలీ బ్రాహ్మణుడు ఠాగూర్ ఎనిమిదేళ్ల వయసులో కవిత్వం రాశాడన్నారు. పదహారేళ్ల వయసులో అతను తన మొదటి గణనీయమైన కవితలను విడుదల చేశాడన్నారు. తన మొదటి చిన్న కథలు, నాటకాలకు పట్టభద్రుడయ్యాడు. ఠాగూర్ మానవతావాది, సార్వత్రికవాది, అంతర్జాతీయవాది, జాతీయవాదంతో విశ్వకవిగా పేరు ప్రఖ్యాతులు సముపార్జించాడని అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్యం కోసం పోరాడి అశువులు బాసిన యోధుడి వర్ధంతి సందర్భంగా ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జానకిరామ్, ఠాగూర్ యువసేన అధ్యక్షుడు చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్, జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గైనిభైటి భాస్కర్ గౌడ్, శివ, హుస్సేన్, నాగరాజు, మెకానిక్ రవి, వంగ భాస్కర్ రెడ్డి, క్యాటరింగ్, సి.అర్. హనీఫ్, వర్ధన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ లోని శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన, కుంకుమ అర్చన,తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,ఉప్పోజి బిక్ష పతి,రాజు గోపాల చారి,పల్లెర్ల గోపి, చోల్లెటి బ్రహ్మ చారి, శ్రీనివాస్,శ్రీధర్,రాజ మల్లేష్ చారి,నాగ రాజు,సదానంద్ గౌడ్,నర్సింగ్ రావు,జగన్,సదానంద్ గౌడ్, రాజు,ప్రశాంత్ కుమార్,భవాని శంకర్,మరియు మహిళా మణులు తదితర భక్తులు పాల్గొన్నారు.

– ఉప్పల్, మే 7 (నిఘా న్యూస్):

## ఉపాధి కూలీలకు రెండు లక్షల ప్రమాద బీమా



**పెదపూడి, మే 7 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం మండల అభివృద్ధి అధికారి కొవ్వూరి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏపీఓఎన్ఆర్ఇజిఎస్ సత్యనారాయణ డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తూ ఎవరైనా అనుకోకుండా మరణిస్తే ఇప్పటి వరకు 50 వేల రూపాయలు నష్ట పరిహారంగా ప్రభుత్వం అందజేసేవారని పేర్కొన్నారు ఇప్పుడు ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 47 ప్రకారం ఉపాధి హామీ పథకం పనిలో ఉండి మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు వారి కుటుంబ సభ్యులకు అందజేస్తారని తెలియజేశారు. అంతేకాకుండా బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరు కూడా ప్రధానమంత్రి సురక్ష బీమాలో 20 రూపాయలు బ్యాంకులో చెల్లించినట్లయితే వారికి యాక్సిడెంట్ల భీమా రెండు లక్షల రూపాయలు అందజేస్తారని, ప్రధానమంత్రి జీవనజ్యోతి స్కీములో సంవత్సరమునకు 460 రూపాయలు చెల్లిస్తే ప్రమాద, సహజ మరణానికి కూడా రెండు లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేస్తారని వివరించారు. ప్రతి ఒక్కరు కూడా ఈ బీమా చేయించుకుని వారి కుటుంబ సభ్యులకు తదుపరి కాలంలో భద్రత చేకూర్చాలని వారు తెలిపారు.


## ఉపాధి కూలీలకు రెండు లక్షల ప్రమాద బీమా





**పెదపూడి, మే 7 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం మండల అభివృద్ధి అధికారి కొవ్వూరి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏపీఓఎన్ఆర్ఇజిఎస్ సత్యనారాయణ డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తూ ఎవరైనా అనుకోకుండా మరణిస్తే ఇప్పటి వరకు 50 వేల రూపాయలు నష్ట పరిహారంగా ప్రభుత్వం అందజేసేవారని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 47 ప్రకారం ఉపాధి హామీ పథకం పనిలో ఉండి మరణిస్తే 2లక్షల రూపాయల వరకు వారి కుటుంబ సభ్యులకు అందజేస్తారని తెలియజేశారు. అంతేకాకుండా బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరు కూడా ప్రధానమంత్రి సురక్ష బీమాలో 20రూపాయలు బ్యాంకులో చెల్లించి నట్లయితే వారికి యాక్సిడెంట్ల భీమా రెండు లక్షల రూపాయలు అందజేస్తారని,ప్రధానమంత్రి జీవనజ్యోతి స్కీములో సంవత్సరమునకు 460 రూపాయలు చెల్లిస్తే ప్రమాద, సహజ మరణానికి కూడా రెండు లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేస్తారని వివ రించారు. ప్రతి ఒక్కరు కూడా ఈ బీమా చేయించుకుని వారి కుటుంబ సభ్యులకు తదుపరి కాలంలో భద్రత చేకూర్చాలని వారు తెలిపారు.




నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శింగరాజుపల్లె గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి, కామాక్షి సమేత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి, పరివార దేవతల నాభిశిల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ పూజలు భక్తి శ్రద్దలతో ప్రారంభమయ్యాయి. శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో వేద పండితులు పర్యవేక్షణలో జరిగాయి.

– నంద్యాల, మే 7 (నిఘా న్యూస్):

# కార్మికుల దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

### కరపత్రం విడుదల చేసిన నాచారం సిఐటియు కార్యదర్శి గణేష్



**నాచారం, మే 7 (నిఘా న్యూస్):** కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు ఉపసంహ రించుకోవాలి. మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు నాచారంలోని వైట్ ఇండియా కార్మికు లచే కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నాచారం సెక్రటరీ పి. గణేష్ మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ మూడవసారి అధికారంలోకి వచ్చాక కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల మరింత దూకుడుగా అమలు చేస్తున్నది. కార్మిక వర్గం 100 సంవత్సరాలుగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందు తీసుకొచ్చింది వీటికి వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలు నుండి సమ్మెలు చేసిన క్రమంలో వీటిని అమలు చేయకుండా ఆలస్యం చేశారు ఈ ఏప్రిల్ 2025 నుండి అమలు అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తున్నారు. వీటి అమలు అవుతే కార్మికులకు కనీస వేతనాలు, యూనియన్ పెట్టుకునే హక్కు, ఈఎస్ఐ పిఎఫ్ ప్రైవేటీకరణ, 8 గంటల పని విధానం కాకుండా 12 గంటల పని విధానం అమరుల్లోకి వస్తుంది. ఈ నూతన చట్టాల వలన కార్మికులు నిరసన తెలియజేసే హక్కు కూడా కోల్పోతున్నారు. నూతన బిఎన్ఎస్ చట్టం ప్రకారం అలాంటి కార్యక్రమాలు చేస్తే నాన్బెయిలబుల్ కేసు పెట్టే అవకాశం యజమానులకు కల్పించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో సమ్మె చేసే హక్కును నిర్వీర్యం చేస్తూ తిరిగి బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం చేస్తుంది. ఇప్పటివరకు కార్మికులకు ఎంతో కొంత రక్షణగా ఉన్నటువంటి కార్మిక చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ యజమానులకు అనుకూలంగా నూతన చట్టాలు రూపొందించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నం జరుగుతోంది వీటన్నిటిని తిప్పి కొట్టాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని ప్రధానమైన డిమాండ్లతో మే 20వ తేదీ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సత్యం గౌడ్, నర్సింగరావు శ్రీనివాస్, ఆలీ, సుధాకర్, సత్యనారాయణ ప్రభాకర్, రాజు, షకీల్, బాలరాజు, నరేష్, మల్లారెడ్డి, ఉపేందర్, కనకయ్య, శేఖర్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో వాసవి మాత జయంతి వేడుకలు



**నాచారం, మే 7 (నిఘా న్యూస్):** ఆర్యవైశ్యుల కులదైవం అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,నాచారం కార్పొరేటర్ శాంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు ఆర్యవైశ్య సంఘం బట్టలను పంపిణీ చేసింది. ఎమ్మెల్యే బండారీ లక్ష్మారెడ్డి కార్మికులకు బట్టలను అందించారు ఆయన మాట్లాడుతూ సమాజంలో సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటున్న ఆర్యవైశ్యులు సేవాతత్పరులన్నారు. అంతకుముందు పూజారులుచే మంత్రోచ్ఛారణల నడుమ గణపతి పూజ మహిళలు వాసవి మాతకు ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలోనే కాకుండా సేవా కార్యక్రమాలను చేయడంలోనూ ఐకమత్యంగా ఉండటం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు శింగిరికొండ నరసింహ, అధ్యక్షుడు శ్రీరామ్ సత్యనారాయణ, జనరల్ సెక్రటరీగా బొగ్గారపు రమేష్, కోశాధికారి ఏగిన భాస్కర్, జాయింట్ సెక్రటరీ మహేశ్వర మూర్తి, అడిషనల్ జాయింట్ సెక్రటరీ ఎలిషాల లింగం, ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, ముఖ్య సలహాదారులు సకినాల రమేష్ బాలకృష్ణ, బచ్చు మోహన్, గంప చంద్ర శేఖర్, సంగమేశ్, శ్రవణ్ కుమార్, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ జయ



**ఆలేరు, మే 7 (నిఘా న్యూస్):** ఆలేరు మండల కేంద్రంలోని కొల్లూరు గ్రామంలో బుధవారం ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులకు ఎండా కాలంలో జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు ఇస్తూ కొల్లూరు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఇన్చార్జి ఏఎన్ఎం జయ హమాలీ కార్మికులతో మాట్లాడుతూ కల్లాలలో వడ్లు పట్టేటప్పుడు మాస్కులు గగుల్స్, ధరించాలని కాటన్ వస్తువులు ధరించాలని, దుమ్ము ధూళితో ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని సేఫ్టీ విధానం పాటించాలని సూచించారు. తీవ్రమైన ఎండ వడదెబ్బపై ప్రజా ఆరోగ్య సూచనలు సాధారణ ప్రజల కోసం సరిపడ్డ ద్రవాలు తీసుకోవడం మంచిదని, జ్వరం దగ్గు ఏమైనా వచ్చినా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. దాహం లేకపోయినా వీలైనప్పుడు తగినంత నీరు త్రాగండి, పనిచేసేటప్పుడు ఓ ఆర్ ఎస్ త్రాగాలని, దూర ప్రయాణాలకు వెళ్లే ముందు నీరు తీసుకెళ్లాలని నిమ్మరసం మజ్జిగ తీసుకోవాలని హమాలీ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. హమాలీ కార్మికులు ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్, ఏఎన్ఎం జయ, సుంచు మమత ఏ, ఎన్ఎం, ఆశా వర్కర్ గ్యాధపాక, కమల హమాలి కార్మికులు గాజుల సత్తయ్య ఆళ్ల సత్తయ్య గాజుల శివకోట చంద్రయ్య పరమేష్ వెంకటేష్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

**రామంతాపూర్, మే 7 (నిఘా న్యూస్):** రామంతాపూర్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 108 లీటర్ల ఆవుపాలతో పంచామృతంతో అమ్మవారికి అభిషేకం జరిగింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, సామూహిక కుంకుమార్చన, నామస్మరణ మంత్రపుష్పం, తీర్థ ప్రసాదం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా రామంతపూర్ 9వ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్త, కల్మకల లింగం, దేవాలయ కమిటీ మెంబర్స్, మేడ్చల్ జిల్లా ఐ.వి.ఎఫ్ అధ్యక్షులు సంబు పాండయ్య గుప్త, రామంతపూర్ కన్యకా పరమేశ్వరి టెంపుల్ అధ్యక్షుడు భువనగిరి శ్రీనివాస్ గుప్తా, కొత్తపెల్లి రమేష్ గుప్తా, గట్టు ప్రకాష్ గుప్తా, ఊరే నాగేష్ గుప్తా,విశ్వనాథుల మంజునాథ్ గుప్తా, పోలా వెంకటేష్ గుప్తా, జిల్లా హరిబాబు గుప్తా, తిరుపతి గుప్తా, భువనగిరి రవి గుప్త, పల్లెర్ల బిక్షపతి గుప్తా తదితరులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ మహిళా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత్ క్షేమం కోరుతూ బిజెపి నేతల పూజలు



**ఉప్పల్, మే 7 (నిఘా న్యూస్):** వాసవి మాత జయంతి సందర్భంగా ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాలకు ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా భారత ఆర్మీ జవాన్లు వారి పేరు మీద అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు ఫణీంద్ర, వైశ్య సంఘం అధ్యక్షులు బిక్కు మల్ల సుధాకర్ లు మాట్లాడుతూ బుధవారం జరిగిన సింధూరం ఆపరేషన్ విజయవంతమైనందుకు, భారత ఆర్మీ జవాన్లు వారి ఆయురారోగ్యాలు కాపాడాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అన్న ప్రసాద వితరణ చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శామీర్పేట్ ధర్మారెడ్డి, తీగ విఠల్ రావు ముదిరాజ్, అడేపు రమేష్, నామ అనిత, పద్మ, దువ్వాళ రమేష్, కిరణ్ కుమార్ గుప్తా, రాకేష్ గుప్తా, బిక్కుమల్ల సంతోష్ గుప్తా, బిక్కుమల్ల రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్‌లో వాసవీ మాత జయంతి వేడుకలు

### శోభాయమానంగా అమ్మవారి ఊరేగింపు





**బాలాపూర్, మే 7 (నిఘా న్యూస్):** బాలాపూర్ మండలం మీర్పేట్ జిల్లెల్ గూడ శ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వాసవీ మాత ఆలయ ప్రాంగణంలో వైభవోపేతంగా వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుఝామునే మీర్పేట్ కాశీ నర్మదేశ్వరాలయం నుండి వందల మంది ఆర్యవైశ్యులు సాంప్రదాయ దుస్తులు ధరించి బాజా భజంత్రీల మధ్య అమ్మవారి విగ్రహాన్ని వాసవీ మాత ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం వేద పండితులచే మంత్రోచ్ఛారణల మధ్య అభిషేకాలు, హోమాలు నిర్వహించి, సుమారు ఆరు వందల మంది మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. మీర్పేట్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచన ప్రేమ్ కుమార్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పిం చారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ జరిగింది. వాసవీ మాతను ఆర్యవైశ్యుల సంక్షేమం కోరే మాతగా, తాము నిజాయితీగా ఏ వ్యాపారం, ఉద్యోగం చేసినా అందులో అభివృద్ధి చెందడానికి ఆశీర్వదించే అమ్మగా, అహింసను ప్రోత్సహించి శాంతియుత మార్గంలో నడిపించే దైవంగా కొలుస్తుంటారు. పూజ కైంకర్యాలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి ధరించిన వస్త్రాలు, కలశం తదితర సామాగ్రిని వేలం వేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కైవసం చేసుకున్నారు. అనంతరం విశిష్ట అతిథులను శాలువాతో సత్కరించారు. సాయంత్రం అత్యంత శోభాయమానంగా అమ్మవారినీ వాసవీ ఆలయం నుండి బాలాపూర్ క్రాస్ రోడ్ వరకు విద్యుత్ దీపాలు, కోలాటాల మధ్య, దాండియా ఆడుతూ సందడిగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ఛైర్మెన్ తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా అధ్యక్షులు పచ్చి పులుసు శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి ఇరువెంటి సురేష్ గుప్తా బాలాపూర్ ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా బడంగ్పేట్ అధ్యక్షులు తుక్కునూరు శ్రీనివాస్ గుప్తా మీర్పేట్ నాదర్గుల్ జల్ పల్లి సంఘాల అధ్యక్షులు దేవస్థాన కమిటీ ట్రస్ట్ సభ్యులు కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పాకాలమండలం మొగరాల నివాసి దద్దాల నారాయణమ్మ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను చంద్రగిరి ఎమ్మెల్యే తనయుడు పులివర్తి వినీల్ సాయివర్ధన్ బాబు పరామర్శించారు. బుధవారం స్వగ్రామంలో నిర్వహించిన వారి సంతాప సభకు పులివర్తి వినీల్ సాయివర్ధన్ బాబు, పాకాల జడ్పిటిసి నంగా పద్మజాబాబు రెడ్డి,మహిళలు కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. కార్యక్రమంలో సావిత్రి, మీన, నందీశ్వరి, జానకమ్మ, అరుణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

– చంద్రగిరి, మే 7(నిఘా న్యూస్):

## కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణి



**లోకేశ్వరం, మే 7 (నిఘా న్యూస్):** ప్రభుత్వం పథకాలు ప్రజలకు సత్వరం అందేలా చర్యలు చేపడుతున్నట్లు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. బుధవారం భైంసా లోని ఐకేపీ కార్యాలయంలో పట్టణం, మండలానికి చెందిన 116 మంది ఎస్సి ఎస్టి మైనారిటీ లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను పంపిణి చేసిన సందర్భంగా అయన మాట్లాడారు.గతం కంటే భిన్నంగా ధరఖాస్తు చేసుకున్న స్వల్ప కాలంలోనే లబ్ధిదారులకు చెక్కులు అందించడం జరుగుతుందన్నారు.కేవలం 118 మంది లబ్ధిదారులకు చెందిన దరఖాస్తులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయన్నారు. లక్ష రూపాయలతో పాటు కాంగ్రెస్ సర్కార్ తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీలను విస్మరించిందని ఈ విషయం పై అసెంబ్లీ లో మాట్లాడతా నన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, మాజీ ఎంపిపి అబ్దుల్ రజాక్, నాయకులు సొలంకి భీమ్ రావ్, పట్టణ,మండల బిజెపి అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎనుపోతుల మల్లేష్, నాయకులు పండిత్ రావ్, రావుల పోశెట్టి గాలి రాజు,పి. ఎ. సి ఎస్ డైరెక్టర్ వడ్నప్ శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ గౌతం పింగ్లే,మాజీ సర్పంచ్ అప్పాల రాకేష్, తదితరులు ఉన్నారు.

## అమీర్‌పేట్‌లో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం



**మహేశ్వరం, మే 7(నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని అమీర్పేటలో జగద్గురు శ్రీ మద్విరాట్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 332వ ఆరాధన మహోత్సవం జీవ సమాధి అయిన రోజు అమీర్ పేట్ లో ఘనంగా నిర్వహించారు. మహోత్సవంలో మొదటగా స్వామివార్లకు అభిషేకం పూజా కార్యక్రమం హోమం నిర్వహించారు. కాలజ్ఞాన సృష్టికర్మ భూత భవిష్యత్ వర్తమాన కాలములను ప్రజలకు చాటి చెప్పిన గొప్ప మహానీయుడు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని అన్నారని విశ్వకర్మ కమిటీ అధ్యక్షుడు వడ్ల కుమార్ చారి అన్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి భవిష్యత్తులో జరగబోయే అనేక విషయాలు ముందుగానే దర్శించి తాళ పత్ర గ్రంథాలలో రచించి భద్రపరచా రన్నారు. ప్రస్తుత కాలంలో జరిగే అనేక విషయాలను ఆయన చెప్పిన కాలజ్ఞానానికి సమన్వయించుకుంటూ బ్రహ్మంగారు అప్పుడే చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పసునూరి వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి పసునూరి వెంకటేష్ చారి, కార్యదర్శి వడ్ల ఆంజనేయులు చారి, కోశాధికారి శేఖర్ చారి, సలహాదారులు వడ్ల బాలాచారి, పసునూరి నారాయణ చారి, గుడి కమిటీ అధ్యక్షుడు పసునూరి కనకాచారి, ఉపాధ్యక్షులు కమ్మరి మహేష్, ప్రధాన కార్యదర్శి వడ్ల మల్లేష్, కోశాధికారి రాజ్ కుమార్, సలహాదారులు వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలోనూ కుల గణన ప్రారంభించాలి

### చిత్తూరు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పటాన్ మస్తాన్ భాష



**చంద్రగిరి, మే 7(నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల లో కాంగ్రెస్ పార్టీ చిత్తూరు ఉమ్మడి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పఠాన్ మస్తాన్ భాష బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పటాన్ మస్తాన్ భాష మాట్లాడుతూ లోక్‌సభలో కులగణన గురించి రాహుల్ గాంధీ మొదట ప్రస్తావించారని అన్నారు. కులగణన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అమలు చేయాలి ప్రభుత్వాన్ని కోరారు. కులగణన వల్ల అన్ని కులాల ప్రజలకు మేలు జరుగుతుంది పేర్కొన్నారు. కుల గణనకు తెలంగాణ రాష్ట్రం ఒక నమూనాగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసి నిజాయితీని, చిత్తశుద్ధి నిరూపించుకున్నామన్న విషయాన్ని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ అన్ని రాష్ట్రాల్లో ప్రస్తావిస్తూ వస్తున్నారని అన్నారు. ఈ విషయంలో తామే నిజాయితీతో ఉన్నామంటున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌లు కుల గణన తీసుకురావాలని కోరారు. దీనివల్ల రాజకీయ పార్టీలలో, ఉద్యోగాలలో, విద్యార్థులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

# డయాబెటిక్ రెటినోపతితో అప్రమత్తం

### సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మోదిని




**హైదరాబాద్, మే 7 (నిఘా న్యూస్):** కంటి గుడ్డు వెనుక భాగాన కణాల పొరగా ఉండేదాన్ని వైద్య పరిభాషలో రెటినా అంటారని, రెటినా పొరపై కాంతి పడగానే ప్రతిస్పందించి కంటితో చూపు చూడడానికి మెదడుకు సంకేతాలు పంపించడంతో మానవులు కంటి ద్వారా ప్రపంచాన్ని చూడగలుగుతున్నారని సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని పంధర్ పూర్ కర్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని సరోజినీ దేవి ప్రభుత్వ కంటి ఆసుపత్రి లో కంటి అనారోగ్య సమస్యలతో సందర్శించిన ప్రజలకు తనతోపాటు కంటి వైద్య నిపుణులు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. రెటినా పొరకు అనారోగ్య సమస్య ఏర్పడితే కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉందని సూచించారు. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు డయాబెటిక్ రెటినోపతికి గురికాకుండా అత్యంత కంటి ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు.డయాబెటిక్ రెటినోపతి కంటి అనారోగ్య లక్షణాలు 10 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వరకు బహిర్గతం కాదని సూచించారు. కావున మధుమేహ వ్యాధికి గురైన ప్రజలు ప్రాథమిక దశ నుంచి కంటి వైద్య నిపుణులను సంప్రదించడం శ్రేయస్కరమని హితబోధ చేశారు. మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచుకోవడం ఉత్తమం అన్నారు. మధుమేహ వ్యాధికి గురైనప్పటి నుంచి 10సంవత్సరాల కాలం అత్యంత కీలకం అని స్పష్టం చేశారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు కంటి ఆరోగ్యాన్ని విస్మరిస్తే డయాబెటిక్ రెటినోపతికి కు గురి అయ్యే ప్రమాదం ఉందని పునరుద్ఘాటించారు. అదేవిధంగా హైపర్ టెన్షన్ రెటినోపతితో, మక్యులర్ డి జనరేషన్, రెటినల్ డిటాచ్మెంట్ తో, బి.పితో అప్రమత్తంగా ఉండవలసి ఉంటుందని వెల్లడించారు. వీటితో పాటు చిన్ననాటి నుంచి కంటి అద్దాలు వాడే వారిలో రెటినా పొర బలహీనం అవుతుంది. కావున వారు సైతం అప్రమత్తంగా ఉండాలన్నారు. సంవత్సరానికి ఒక్కసారైనా కంటి వైద్య నిపుణులను సంప్రదించడం శ్రేయస్కరమని హితవు పలికారు. ప్రాథమిక దశలో కంటి వైద్య నిపుణులను సంప్రదిస్తే మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. వ్యాధి ముదిరిన తర్వాత డాక్టర్లను సంప్రదిస్తే డాక్టర్ల చేతిలో నుంచి పరిస్థితి దాటిపోతుందని స్పష్టంగా వివరించారు. ఓ.పి వైద్య విభాగంలో రోజుకు రెటినోపతి వ్యాధిగ్రస్తులు 70 మంది నుండి 100మంది వరకు ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. శస్త్ర చికిత్స వైద్య విభాగంలో నెలకు రేటినా పొర అనారోగ్యానికి గురైన సుమారు 100మంది నుండి 120 మంది ప్రజలకు శస్త్ర చికిత్స చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో 70 శాతం మంది డయాబెటిస్ రెటినోపతి బాధితులే అంటున్నారని తెలిపారు. కంటి సంరక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించి, ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అన్యాయం

### గ్రామపంచాయతీ ముందు నిరసనకు దిగిన మహిళలు



**ముస్తాబాద్, మే 7(నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గ్రామ పంచాయతీ ముందు నిరసన చేపట్టిన మహిళలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కాంగ్రెస్ నాయకులు కమిటీ వేసుకొని గుట్టుచప్పుడు కాకుండా తమకు నచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే విదంగా జాబితా ఎంపిక చేస్తున్నారని మండిపడ్డారు. రోడ్డు విస్తరణ అభివృద్ధిలో భాగంగా మా ఇండ్లు సగం వరకు తొలగించడం జరిగింది. సీసీ రోడ్డు ఎత్తుగా వేయడం వలన ఇండ్లు ఎలాంటి ఉపయోగం లేకుండా మారాయని,వర్షం పడితే ఇండ్లలోకి నీరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మరి కొందరి ఇండ్లు రోడ్డుకు లోపలి వైపు ఉన్నా శిథిలావస్థలో ఉన్నాయని పేర్కొన్నారు. కాబట్టి ఎంపిక ప్రక్రియ అందరి సమక్షంలో అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని మహిళలు డిమాండ్ చేశారు.మాకు న్యాయం చేయాలనీ మహిళలంతా పంచాయతీ కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు.కార్యదర్శి ఆఫర్ ను వివరణ కోరగా కమిటీ సభ్యులు 84 మందికి ఇండ్ల జాబితా తయారు చేసి తెచ్చిన సంబంధిత జిల్లా అధికారి సమక్షంలో జాబితాను పరిశీలించి వివిధ కారణాలతో అనర్హులైన 13 మంది పేర్లను తొలగించడం జరిగిందని, మిగితా 61 పేర్లను ప్రభుత్వ ప్రతిపాదనకు పంపామని కార్యదర్శి పేర్కొన్నారు.తదుపరి వచ్చే జాబితాలో న్యాయం జరిగేలా చూస్తానని కార్యదర్శి చెప్పడంతో నిరసన విరమించారు.ఈ కార్యక్రమంలో శంకరమ్మ, లస్మవ్వ, హంస,శోభమ్మ ఎల్లవ్వ,సుజాత బాబాయి, నరేష్, దేవయ్య, రామచంద్రం, రాములు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకా నగర్ అభివృద్ధి పనులపై కార్పొరేటర్ సమీక్ష




చిలుకానగర్, మే 7 (నిఘా న్యూస్): చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో డివిజన్లోని అభివృద్ధి పనులపై కార్పొరేటర్ బన్నాల గీత జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిలాల్ డిఈ,ఏఈ, అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ బ్యాంక్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న స్ట్రాం వాటర్ లైన్ పనులకు బండ రాళ్లు అడ్డం రావడంతో పనులకు జాప్యం జరుగుతుందని ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి పనులను త్వరితగతిన జరిగేలా చూడాలని ఈఈ హరిలాల్ ని కోరారు. చిలుకా నగర్ చౌరస్తా వివేకానంద విగ్రహం నుండి కావేరి నగర్ ఇరిగేషన్ నాలా వరకు రూ. 6 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరైన విషయాన్ని గుర్తు చేస్తూ, తొందరగా పనులు ప్రారంభించాలని కోరారు. బ్యాంక్ కాలనీ ఆటో స్టాండ్ నుంచి శ్రీనగర్ కాలనీ ఇరిగేషన్ నాల వరకు, డివిజన్లోని రూ.3కోట్ల అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తయిన పనులు ప్రారంభించని కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని తిరిగి వాటిని రీ టెండర్ చేయాలని కోరారు. డి.ఈ, ఏ.ఈ. అధికారులు డివిజన్లో జరుగుతున్న పనుల నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించాలని, డివిజన్ ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి అయే విధంగా చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ. వినీల్ గౌడ్ ఏ.ఈ. రాధిక తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహకారంతో ఉప్పల్‌లో అభివృద్ధి పనుల జాతర

### రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్



**రామంతపూర్, మే 7 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ ఇందిరా నగర్‌లో సీసీ రోడ్డు పనులను ఇందిరా నగర్ వాసులతో కలసి బుధవారం రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండి రఫీక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గానికి వేల కోట్ల నిధులుమంజూరు చేశారని, వారి సహకారంతో రామంతాపూర్ డివిజన్లో దశల వారీగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలియజేశారు. రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని క్యూరింగ్ సక్రమంగా చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ గౌడ్, సురేష్ చారి, రవీందర్ గౌడ్, విజయ్, యాదగిరి గౌడ్, రఘు, నరసింహ గౌడ్, మహమ్మద్ షకిల్, అబ్దుల్ మతిన్, సూరి, ఐకాన్ స్వామి, మధు, సుధాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ పోరాటంలో ధర్మానిదే అంతిమ విజయం

### ఓబులాపురం కేసులో నిర్దోషి ఎమ్మెల్యే సబితా రెడ్డిని అభినందించిన నేతలు



**మహేశ్వరం, మే 7(నిఘా న్యూస్):** సుదీర్ఘ పోరాటంలో ధర్మానిదే, న్యాయానిదే విజయం చారిత్రాత్మక తీర్పు, అంటూ టిఆర్ఎస్ నాయకులు హర్ష వ్యక్త చేశారు. సంబరాలు చేసుకున్నారు. ఓబులాపురం మైన్స్ కేసులో సబితా రెడ్డిని నిర్దోషిగా సిబిఐ కోర్టు తెలపడంతో చారిత్రాత్మక తీర్పు వెలువడడంతో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎవరికి ఏ హాని చేయని సబితా ఇంద్రారెడ్డి గొప్ప మనసున్న మహా నాయకురాలు అన్నారు. గొప్ప వ్యక్తి సంబంధించి కోర్టు నిర్దోషిగా ప్రకటించడంతో మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ డి వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు పి.సుధాకర్ రెడ్డి, మహేశ్వరం నియోజక వర్గము కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి మహేశ్వరం మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, మహేశ్వరం మండలం పిఏసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, మాజీ సైనికుడు కాట్రగడ్డ వాసు బాబు తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి అందజేత



**ఉప్పల్, మే 7 (నిఘా న్యూస్):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎండి అఫ్జల్ రూ.60 వేలు, బీరయ్య రూ.52 వేలు, అఖిల 32 వేలు వర్ష రూ.60 వేలుచొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజవర్గం డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, ఎండి రఫీక్, పోలేపాక అంజయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తవిడబోయిన గిరిబాబు, తుమ్మల దేవి రెడ్డి, పాసల లుకాస్, నవీన్ యాదవ్, గోవింద్ కుమార్, జావిద్, మధుబాబు,ఉదయ్ కుమార్ జెమిని, వెంకట్ రెడ్డి,సాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయండి

### జిల్లా వైద్య అధికారికి కార్పొరేటర్ విజ్ఞప్తి




**రామంతాపూర్, మే 7 (నిఘా న్యూస్):** డివిజన్ పరిధిలోని రాజేంద్రనగర్ లో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారిని డాక్టర్ సి. ఉమాగౌరికి రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీ ప్రజలకు ఆరోగ్యకరమైన సేవల కోసం అన్ని వసతులతో కూడిన భవనం సిద్ధంగా ఉన్నదని జిల్లా వైద్యాధికారునికి తెలియజేసినట్లు తెలిపారు. ఎక్కువ శాతం మధ్య, పేద తరగతి ప్రజల నివసించే ఈ ప్రాంతంలో బస్తీ దవాఖాన ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. బస్తీ దవాఖానాలో అన్ని వసతులతో ఏర్పాటు చేయాలని కోరగానే జిల్లా వైద్యాధికారిని సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారు వెంకటరావు, రేవు నరసింహ కురుమ, సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, పడిగం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

### హాజరైన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి



**మౌలాలి, మే 7 (నిఘా న్యూస్):** శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 332వ ఆరాధన మహోత్సవం సందర్భంగా హెచ్ బీ కాలనీ ప్రధాన కూడలిలో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పూలమాలలు వేసి ఆరాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున, చైర్మన్ కేశోజు లక్ష్మీనారాయణ చారి, సమ్మని మురళీ చారి, శ్యామ్ సుందర్ రావు, సిద్దు చారి, నాగేశ్వర రావు, శంకర్, నాయకులు మునుగంటి రాంప్రదీప్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, వాసు చారి, భీష్మ చారి, పవన్ చారి, విష్ణు చారి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.



**ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా ప్రకటించడంతో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి హర్ష వ్యక్తం చేశారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగపాటి నవీన్, దుడ్డు కృష్ణ, కాడమోని ప్రభాకర్ ,మిద్దింటి సురేష్, తెల్జిరి శ్రీశైలం, సంజయ్, కటికల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.**

– మహేశ్వరం, మే 7(నిఘా న్యూస్):



## పటేల్ నగర్ నాలాను పరిశీలించిన కార్పొరేటర్

**అంబర్‌పేట, మే 7(నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ లోని పటేల్ నగర్ నాలాను కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి బుధవారం సందర్శించారు. చిన్నపాటి వర్షానికే పటేల్ నగర్ నాలా పొంగి పొర్లి వరద నీరంతా రోడ్లపై ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ పరిస్థితిని అక్కడికి వచ్చిన జిహెచ్ఎంసి డిఈ ప్రశాంతి, ఏఈ శ్రీగంద్ లకు కార్పొరేటర్ వివరించారు. అనంతరం కార్పొరేటర్ సిపిఎల్ అసిస్టెంట్ కమాండెంట్ త్రిలోక్ నాథ్ రెడ్డి,సిపిఎల్ ఇంచార్జ్ వీరు లను కలిసి నాలా పరిస్థితిని వివరించి నూతన రిటైనింగ్ వాల్ నిర్మించడానికి సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన సిపిఎల్ అధికారులు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రఫీక్, సందని, సంతోష్ చారితదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలు



**తూప్రాన్, మే 7 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని నరసంపల్లి గ్రామంలో జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మాజీ సర్పంచ్ కత్తుల సత్యనారాయణ, జింక మల్లేష్ ల ఆధ్వర్యంలో పెద్దమ్మ దేవాలయం వద్ద కోలోహాలంగా జాతర కొనసాగింది. వేద బ్రాహ్మణలచే పూజా కార్యక్రమాన్ని జరిపించారు. గణపతి పూజ, హోమం కుంకుమార్చన కార్య క్రమాన్ని గ్రామ పెద్దల సమక్షం సమక్షంలో నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పోచమ్మకు బోనాలను సమర్పించారు. ఇందులో జింక యాదగిరి, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు, పాల్గొని విజయవంతం చేశారు

## తూప్రాన్‌లో 16వేల క్వింటాళ్ల ధాన్యం సేకరణ



**తూప్రాన్, మే 7 (నిఘా న్యూస్):** తూప్రాన్ ఆర్ డి ఓ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని తూప్రాన్ మండలం లో మొత్తం 11 కొనుగోళ్ళు కేంద్రాలు ఉండగా దీంట్లో 15642 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది మనోహరాబాద్ మండలంలో 3 కొనుగోళ్ళు కేంద్రాలు ఉండగా ప్రస్తుతం పోతారం, పర్కిబండ గ్రామాలలో ఇంకా వరి కోతలు కానందున కేవలం దండుపల్లి లోని కొనుగోలు కేంద్రంలో 2,988 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని. అలాగే తూప్రాన్ మండలంలో మొత్తం 11 కొనుగోళ్ళు కేంద్రాలలో 100 హమాలీలు ఉండగా మనోహరాబాద్ మండలం దండుపల్లీ కొనుగోలు కేంద్రంలో 14మంది హమలీలు పని చేస్తున్నారని తెలిపారు. ఇది ఇలా ఉండగా ప్రతి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ధాన్యం కొనుగోళ్ళు అయిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి, ధాన్యాన్ని లారీలో లోడ్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని ఎటువంటి జాప్యం లేకుండా ట్రక్ షీట్ ను రైస్ మిల్లర్లకు అప్పగించాలి. అలాగే వారి దగ్గరి నుండి రశీదు తీసుకోవాలి. కాంట చేసేటప్పుడు ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని సీఈవో ఏపీవో లను ఆదేశించారు.

## మక్తల్‌లో పోలీసు జాగిలాలతో తనిఖీలు



**నారాయణపేట, మే 7 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని డీఎస్పీ ఎన్ లింగయ్య తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండ మక్తల్ పట్టణంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో, పన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి బలరాం, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ నరేందర్ పాల్గొన్నారు.

# మే 11న సుశీలమ్మ సంస్మరణ సభ

### హాజరుకానున్న కూనంనేని సాంబశివరావు



**బోనకల్, మే 7(నిఘా న్యూస్):** పీడిత ప్రజల ఆశాజ్యోతి,అమరజీవి తూము ప్రకాశరావు సతీమణి, రాయన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద రావు కోరారు. మండలంలోని రాయన్న పేట తూము ప్రకాశరావు భవన్లో గ్రామ సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11న జరిగే సుశీలమ్మ సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ సన్నాహాక సమావేశం బుధవారం నిర్వహించారు. ముందుగా సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి, తూము ప్రకాశరావు స్మారక స్థూపానికి పూలమాలలు వేసి బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ 1983వ సంవత్సరం జూన్ 27న పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నాడన్న కారణం చేత ప్రత్యర్థుల చేతిలో తూము ప్రకాశరావు హత్యకు గురయ్యారని అన్నారు. నాటి మధిర తాలుకాలో సిపిఐ బలోపేతం చేయడానికి ప్రకాశరావు ఏనలేని కృషి చేశారని అన్నారు. ఆయన మరణం అనంతరం సుశీలమ్మ కడవరకు కమ్యూనిస్టుగా నిలబడి భర్త ఆశయాలను కొనసాగించారని అన్నారు. 2006-2013వ మధ్యకాలంలో రాయన్నపేట గ్రామ సర్పంచ్ గా గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. 40 సంవత్సరాల క్రితం తన భర్త మరణించిన తన ఇద్దరు ఆడపిల్లలతో పాటు, కుమారుడిని తీర్చిదిద్దడంలో సఫలీకృతురాలు అయిందన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి కడవరకు కమ్యూనిస్టుగా నిలిచిన తూము సుశీలమ్మ జీవితాన్ని నేటి తరానికి తెలియజెప్పడానికి మే 11న రాయన్నపేటలో సంస్మరణ సభను గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఆత్మీయ అతిథిగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, విశిష్ట అతిథులుగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎంఎల్సీ,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూధన్ రావు,టిడిపి జిల్లా పార్లమెంటరీ ఇంచార్జి డాక్టర్ వాసిరెడ్డి రామనాథంలు పాల్గొని ప్రసంగించ నున్నారని, వీరితో ప్రజాసంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ కార్యకర్తలు, నాయకులు, సానుభూతి పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుశీలమ్మ తనయుడు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, ప్రకాశరావు సోదరులు తూము కోటయ్య, సిపిఐ శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచంద్రరావు, నాయకులు తోటపల్లి ఆనందరావు, వల్లెబోయిన వీరభద్రం, ఏదుళ్ల సత్యం, తూము గీరమ్మ, మరీదు ఈశ్వరమ్మ, తోటపల్లి సునీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

### బడిబాటలో ప్రధానోపాధ్యాయులు శ్యామల రావు



**మధిర, మే 7(నిఘా న్యూస్):** ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని దెందుకూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్యామలారావు అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధి దెందుకూరు గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్యామల రావు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు.ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉన్నాయని, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రైవేట్ పాఠశాలకు పంపి ఆర్థికంగా నష్టపోకూడదని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని తల్లిదండ్రులను కోరారు. ఫీజుల రూపంలో ప్రవేటు పాఠశాలకు చెల్లించే నగదును పొదుపు చేసినట్లయితే భవిష్యత్తులో పిల్లల పై చదువుకు ఉపయోగపడుతుందని తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య,నోటు పుస్తకాలు, రెండు జతల బట్టలు ఇవ్వడంతో పాటు అల్పాహారం, రాగిజావ, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్నభోజనం ఉంటుందన్నారు. దీనితో పాటు స్కాలర్‌షిప్ అవకాశం కూడా ఉంటుందని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.సునీత, నాగరాజు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డయాబెటిక్ రెటినోపతితో అప్రమత్తం

### సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మోదిని




**హైదరాబాద్, మే 7 (నిఘా న్యూస్):** కంటి గుడ్డు వెనుక భాగాన కణాల పొరగా ఉండేదాన్ని వైద్య పరిభాషలో రెటినా అంటారని, రెటినా పొరపై కాంతి పడగానే ప్రతిస్పందించి కంటితో చూపు చూడడానికి మెదడుకు సంకేతాలు పంపించడంతో మానవులు కంటి ద్వారా ప్రపంచాన్ని చూడగలుగుతున్నారని సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని పంధర్ పూర్ కర్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని సరోజినీ దేవి ప్రభుత్వ కంటి ఆసుపత్రి లో కంటి అనారోగ్య సమస్యలతో సందర్శించిన ప్రజలకు తనతోపాటు కంటి వైద్య నిపుణులు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. రెటినా పొరకు అనారోగ్య సమస్య ఏర్పడితే కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉందని సూచించారు. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు డయాబెటిక్ రెటినోపతికి గురికాకుండా అత్యంత కంటి ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు.డయాబెటిక్ రెటినోపతి కంటి అనారోగ్య లక్షణాలు 10 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వరకు బహిర్గతం కాదని సూచించారు. కావున మధుమేహ వ్యాధికి గురైన ప్రజలు ప్రాథమిక దశ నుంచి కంటి వైద్య నిపుణులను సంప్రదించడం శ్రేయస్కరమని హితబోధ చేశారు. మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచుకోవడం ఉత్తమం అన్నారు. మధుమేహ వ్యాధికి గురైనప్పటి నుంచి 10 సంవత్సరాల కాలం అత్యంత కీలకం అని స్పష్టం చేశారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు కంటి ఆరోగ్యాన్ని విస్మరిస్తే డయాబెటిక్ రెటినోపతికికు గురి అయ్యే ప్రమాదం ఉందని పునరుద్ఘాటించారు. అదేవిధంగా హైపర్ టెన్షన్ రెటినోపతితో, మక్యులర్ డి జనరేషన్, రెటినల్ డిటాచ్మెంట్ తో, బి.పి తో అప్రమత్తంగా ఉండవలసి ఉంటుందని వెల్లడించారు. వీటితోపాటు చిన్ననాటి నుంచి కంటి అద్దాలు వాడే వారిలో రెటినా పొర బలహీనం అవుతుంది. కావున వారు సైతం అప్రమత్తంగా ఉండాలన్నారు. సంవత్సరానికి ఒక్కసారైనా కంటి వైద్య నిపుణులను సంప్రదించడం శ్రేయస్కరమని హితవు పలికారు. ప్రాథమిక దశలో కంటి వైద్య నిపుణులను సంప్రదిస్తే మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. వ్యాధి ముదిరిన తర్వాత డాక్టర్లను సంప్రదిస్తే డాక్టర్ల చేతిలో నుంచి పరిస్థితి దాటిపోతుందని స్పష్టంగా వివరించారు. ఓ.పి వైద్య విభాగంలో రోజుకు రెటినోపతి వ్యాధిగ్రస్తులు 70 మంది నుండి 100మంది వరకు ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. శస్త్ర చికిత్స వైద్య విభాగంలో నెలకు రేటినా పొర అనారోగ్యానికి గురైన సుమారు 100మంది నుండి 120 మంది ప్రజలకు శస్త్ర చికిత్స చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో 70 శాతం మంది డయాబెటిస్ రెటినోపతి బాధితులే అంటున్నారని తెలిపారు. కంటి సంరక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించి, ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

### ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో

# చెప్పేది ఒకటి చేసేది ఇంకోటి

- పాలకుర్తిలో ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు
- అసలైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే తీరును విమర్శించిన బీఎస్పీ నేతలు



**పాలకుర్తి, మే 7 (నిఘా న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అనేక అవకతవకలు జరుగుతున్నాయని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రాపాక శ్రీశైలం ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రం శివం గార్డెన్ లో విలేకరుల సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ప్రసాద్ అధ్యక్షతనసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాపాక శ్రీశైలం మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెప్పేది ఒకటి చేసేది మరొకటిగా ఉంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో పక్షపాతం లేకుండా పార్టీలకతీతంగా అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని చెప్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఇదివరకే ఇండ్లు ఉన్నవారికి అనర్హులకు పార్టీ కార్యకర్తలకు పార్టీ అభిమానులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి అన్నారు. ఇళ్ల లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్ల మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో వాళ్ల నాయకులకు కార్యకర్తలకి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వాళ్ల కార్యకర్తలకి ప్రభుత్వ పథకాలు ఇస్తున్నారు అంటూ మండిపడ్డారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ నెట్ బాల్ సెలక్షన్స్

**నాగార్జునసాగర్, మే 7 (నిఘా న్యూస్):** ఈనెల 9వతేదీ శుక్రవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు సబ్ జూనియర్స్ 16 సంవత్సరాలలోపు బాల బాలికలకు నెట్ బాల్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా జనరల్ సెక్రెటరీ జె.కిరణ్ కుమార్ తెలిపారు. 31-05-2009 లోపు ఉన్న క్రీడాకారులు దీనికి అర్హులు సెలక్షన్స్ కి వచ్చే క్రీడాకారులు తప్పని సరిగా ఆధార్ కార్డు జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని రావాలని కోరారు. మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9160494743.

## బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గా రవికుమార్



**నాగార్జునసాగర్, మే 7 (నిఘా న్యూస్):** నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గా రవికుమార్ నియమితులైనారు. ఇప్పటివరకు ఇక్కడ ప్రిన్సిపల్ గా పనిచేసిన రాజశేఖర్ నిడమనూరు మండలం వేంపాడు స్కూల్ కి బదిలీ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలోకి వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్పూర్ లో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న రవికుమార్ నాగార్జునసాగర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా రావడం జరిగింది. బుధవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. బదిలీపై వెళ్లిన రాజశేఖర్ ని సిబ్బంది ఉపాధ్యాయులు ఘనంగా శాలువాలతో సత్కరించారు.

## బడంగ్పేట్‌లో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**బాలాపూర్, మే 7(నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 127మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి అందజేశారు. బుధవారం బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరాదేవి ఆధ్వర్యంలో స్థానిక ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వానికి తాము ఎప్పుడూ సహకరిస్తామని, అయితే గతంలో బడంగ్పేట్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం విడుదలైన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి సరస్వతి, భాగ్యనగర్ రైతు సహకార సంఘం బ్యాంక్ ఛైర్మెన్ మర్రి నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్లు సూర్ణ గంటి అర్జున్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, యాతం పవన్ కుమార్, ఏనుగు రామిరెడ్డి, శివకుమార్ భీమిడి స్వప్న జంగారెడ్డి, పెద్దబావి శోభా, ఆనంద్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల అధ్యక్షులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## మీర్పేట్ లో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు



**బాలాపూర్, మే 7(నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ పరిధిలోని చందన చెరువు కట్టపై ప్రతిష్టించిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 332వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మం గారి కమిటీ చైర్మన్, బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి, విగ్రహ దాత నరేందర్ చారి, రాగిఫణి అశోక్ చారి, రాపల్లి కృష్ణమాచారి, ఫిరంగి స్వర్ణాచారి, ఈశ్వరోజు వేణు చారి, వల్లోజు బ్రహ్మాచారి, దయానంద చారి, దంతోజు ప్రభాకర చారి, చంద్రశేఖర్ చారి, శివకుమార్ చారి, భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పుతో... నిజాయితీ నిరూపించుకున్న సబితా రెడ్డి

### మైలార్దేవపల్లి దివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్



**రాజేంద్రనగర్, మే 7(నిఘా న్యూస్):** ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా ప్రకటించడంతో మైలార్దేవపల్లి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని తన నివాసంలో డివిజన్ బిఆర్ఎస్ నేతలతో మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్చాన్ని అందించారు. ఈ మేరకు వెంకటేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాని తెలంగాణ రాష్ట్రంలో కానీ దశాబ్ద కాలంలో మచ్చలేని నాయకురాలుగా ప్రజలకు పాలన అందిస్తూ ప్రజలకు మరింత చేరువయ్యారని అన్నారు. ప్రజాక్షేత్రంలో మచ్చలేని నాయకురాలుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకురాలు సబితమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.రాము యాదవ్,కొంపల్లి జగదీష్ అశోక్ కుమార్ కార్తీక్ ముదిరాజ్ వేణు అనిల్ రామకృష్ణ ప్రవీణ్ సన్నీ కార్తీక్ సుమన్ సాయి సంతోష్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**వలిగొండ, మే 7(నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 12 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా భక్తుల కన్నుల పండుగ నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, హోమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను వేద పండితులు పోగులకొండ ఆదిత్య శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ పాలకమండలి స్వామి వార్లను కళ్యాణ వేదిక పైకి తోడుకొని రాగా వేద మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్యాల చప్పుళ్ల నడుమ స్వామి వారి కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో, భక్తులకు కన్నుల పండుగగా నిర్వహించారు. దేవాదాయ పాలకమండలి సభ్యులు స్వామివార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గంజి అశోక్, ధర్మకర్తలు ఎడవల్లి శివలక్ష్మి, రవ్వ నరేందర్, మల్లం హరి ప్రసాద్, కలువల లింగస్వామి, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టులను తనిఖీ చేసిన డిఎస్పి



**నారాయణపేట, మే 7 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా జలాల్పూర్ చెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వాహనాలు తనిఖీ చేయు విధానాన్ని రిజిస్టర్‌ను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ చెక్ పోస్ట్ ల దగ్గర విధులు నిర్వర్తించే పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా చూడాలని ప్రతి వాహనానీ తనిఖీ చేస్తూ వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వరి ధాన్యం వాహనాలు వస్తే రెవెన్యూ అధికారులకు అప్పగించాలని లేదా వాహనాలను తిప్పి పంపియాలని సూచించారు. చెక్పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండి వచ్చి పోయే వాహనాలను జాగ్రత్తగా గమనిస్తూ వాహనాలను తనిఖీ నిర్వహించాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉంటూ వేసవికాలంలో ఎండలు బాగా ఉన్నందున ఎండల నుండి జాగ్రత్తలు తీసుకోవాలని తరచుగా నీళ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని లోకల్ పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## శ్రమ శక్తి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**వరంగల్, మే 7 (నిఘా న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 20 డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ బుధవారం బిల్లా శ్రీకాంత్ ను శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరవి పరమేశ్వర్ జన్ను రవి పెండ్యాల కొమురయ్య పెండ్యాల స్వరాజ్ ఏకాంబరం గొర్రె ప్రశాంత్ తోట బాలరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోయిన బండిని యజమానికి అప్పగించిన పోలీసులు



**వరంగల్ మే 7 (నిఘా న్యూస్):** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న వి. రమణ విధుల్లో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక బండి బుధవారం ఎపి 29 క్యూ 9475 హీరో హోండా ఫ్యాషన్ ప్రో బండి అనుమానస్పదంగా కనిపించడంతో అడ్రస్ తెలుసుకొని ఫోన్ చేయగా, తాను పగడాల గణేష్ అని, రంగారెడ్డి జిల్లా కొత్తగూడ గ్రామంలో తన ఇంటి ముందు వెహికల్ పెట్టుకోగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తన బైక్ దొంగిలించాడని చెప్పగా అట్టి వ్యక్తికి మాకు బండి దొరికింది. వరంగల్ ట్రాఫిక్ పిఎస్ లో బండి ఉందని రమణ వివరించారు. వరంగల్ ట్రాఫిక్ సిబ్బంది సదరు బండి ఓనర్ కు బండి అప్పగిస్తూ, బండి దొరకడంలో చురుకైన పాత్ర వహించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ రమణని ట్రాఫిక్ సిఐ రామకృష్ణ అభినందించారు.

## సింధూర్ ఘటనపై ప్రజల హర్షం

**ధర్మపురి, మే 7(నిఘా న్యూస్):**ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంపై ధర్మారం మండలంలోని కొత్తూరు గ్రామంలో ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పహల్గామ్ ఉగ్ర ఘటనకు ప్రతిదాడిగా ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ పై అర్ధరాత్రి భారత ఆర్మీ మెరుపు దాడులు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ భారతీయులు సంబరాలు జరుపుకున్నారు.ఇందులో భాగంగా ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామస్తులు,యువకులు టపాసులు కాల్చి, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు చేరాలి

### సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలు విజయవంతం చేయాలి



**సంగారెడ్డి, మే 7 (నిఘా న్యూస్):** జిల్లా ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందటమే తన లక్ష్యమని జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ అన్నారు.బుధవారం ఎంపీ సురేష్ శెట్కర్ అధ్యక్షతన జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పురోగతిపై అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సహ అధ్యక్షులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ముఖ్య అతిథులుగా, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, టీజీఐఐ చైర్మన్ నిర్మలా రెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరయ్యారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ఈ సమావేశంలో సమీక్షించారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం, విద్యా, ఆరోగ్య రంగాల్లో జరుగుతున్న పనులపై చర్చ జరిగింది.అధికారులచే సమర్పించబడిన వివరాల ఆధారంగా, సమస్యాత్మక అంశాలు గుర్తించబడి వాటి పరిష్కారానికి తగిన సూచనలు చేశారు. అనంతరం బిజెపి ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న 165 నేషనల్ హైవే పనులు వెంటనే పూర్తి చేసేలా నేషనల్ హైవే అథారిటీస్ అధికారులు కన్సల్టెంట్లు, కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.వచ్చే సమావేశానికి నేషనల్ హైవే అధికారులు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని పటాన్ చె రువు జహీరాబాద్ నేషనల్ హైవేలో మల్కాపూర్ వద్ద, నాందేడ్ అకోలా రహదారిలో సుల్తాన్ పూర్ వద్ద అసంపూర్తిగా ఉన్న పనులు అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో విద్య, వైద్య, గృహ, ఆరోగ్య శాఖల అధికారులను జిల్లాలో జరుగుతున్న ఆయా శాఖల పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో ప్రభుత్వ పాఠశాలను నూతనంగా నిర్మించడం కోసం ఉన్న భవనాన్ని కూల్చివేశారని భవన నిర్మాణం పనులు చేపట్టకపోవడంతో విద్యార్థులు చెట్లకుంద చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే పాఠశాల భవనం నిర్మించేలా విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవలన్నారు. జిల్లాలో చెరువులు కుంటలలో మత్స్యశాఖ ద్వారా చేపల పెంపకానికి అవసరమైన చేప పిల్లల్ని జిల్లాలోని ఉత్పత్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.జిల్లాలో రోడ్లు భవనాల నిర్మాణంలో గల ఆలస్యానికి కారణాలు అడిగారు. వైద్య ఆరోగ్యం విషయంలో ఎలాంటి విధానాల అవలంబిస్తున్న ప్రజల కావలసిన అవసరాలను వివరించారు. జిల్లాలో గల క్రీడా మైదానాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. క్రీడాపథకాల అమలులో పారదర్శకత, సమర్థత, వేగం పెంచాలని ఎంపీ అధికారులను ఆదేశించారు.జిల్లా ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి ప్రజల వద్దకు చేర్చాల్సిన బాధ్యత ప్రతి అధికారికి ఉందన్నారు. అన్ని శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలు జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని సూచించారు.జిల్లాలో వ్యవసాయ, సంక్షేమ, గ్రామీణ శాఖలో గల పనులు ఏ విధంగా కొనసాగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంలో జిల్లాకు కావలసిన అవసరాలను వివరించారు. దేశాభివృద్ధిలో గ్రామాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో గ్రామాలకు కలిపే లింక్ రోడ్డు పనులు చేపట్టాలని సూచించారు. ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నాయన్నారు. అనంతరం టీజీఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రజలకు ఏ అవసరాలు ఉన్న ప్రభుత్వాలు తీరుస్తున్నట్లు ఆమె వివరించారు. సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే చేరాలని అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ నాయకులు అధికారుల సమన్వయంతో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు తక్షణం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పి డి డి ఆర్ డి ఎ జ్యోతి, దిశ కమిటీ సభ్యులు జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ జాతర ప్రారంభం

### ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, మే 7(నిఘా న్యూస్):** తాతయ్యగుంట గంగమ్మ జాతర వైభవంగా ప్రారంభమయ్యింది. చాటింపు తరువాత బుధవారం భక్తులు భైరాగి వేషంతో అమ్మవారికి మొక్కులను చెల్లించుకున్నారు. బుధవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గంగమ్మ ఆలయాన్ని సందర్శించి, భక్తులకు అందుతున్న సౌకర్యాలను ఆలయ అధికారులు, ఉత్సవకమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఆలయప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధిపనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భైరాగి వేషం వేసుకున్న పిల్లల కోరిక మేరకు వారితో ఫోటో దిగారు. భక్తులకు మెరుగైన దర్శనం కల్పించడమే తమ మొదటి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సామాన్యులకు శీఘ్రగతిన దర్శనం కల్పించడంతో పాటు ప్రత్యేక దర్శనం చేసుకునే వారికోసం ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి రోజు పదివేల మంది భక్తులు దర్శించుకున్నారని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గురువారం బండ వేషంతో భక్తులు మొక్కులు తీర్చుకోనున్నట్లు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్గి వీరుడు అల్లూరికి అశ్రునివాళి



**తిరుపతి, మే 7 (నిఘా న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు, భరతమాత ముద్దుబిడ్డ, తెలుగు జాతి గర్వపడే విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా తిరుపతిలోని రుద్రరాజు సంపూర్ణమ్మ గార్డెన్స్ లో రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. అల్లూరి అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సీతారామరాజు స్వాతంత్రం కోసం మన్యం వాసుల్లో చైతన్యం తీసుకొచ్చిన విధి విధానాలను గుర్తు చేసుకుంటూ, ఆంగ్లేయుల చేతిలో అసువులు బాసిన అల్లూరికి ఘనంగా నివాళులు అర్పించారు. వందేమాతరం నినాదంతో రెండు నిమిషాలు మౌనం పాటించి అల్లూరి సీతారామరాజును స్మరించుకుంటూ, ఆయన చేసిన సేవలను కొనియాడుతూ అశ్రు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ హెచ్ విఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, అఖిల భారతీయ క్షత్రియ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోనేటి రవిరాజు, రాయలసీమ కార్యదర్శి సుందర్ కుమార్ రాజు, నాయకులు మాధవరాజు, భాస్కర్ రెడ్డి, సాయి కృష్ణమరాజు, శంకర్ రాజు, కాంట్రాక్టర్ గిరిరాజు, వేణుగోపాల్, రమణయ్య, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, లోక్ సింగ్, షణ్ముగం, రుక్మాంగదరాజు, కృష్ణంరాజు, చంద్రశేఖర్ రాజు, సాల్వ వెంకట మునిరాజు, బాలాజీ, రామస్వామి, సాయిబాబా, మనోహర్ యాదవ్, సంపూర్ణమ్మ, వాణి, నీరజ, భార్గవి, జయంతి, చిన్నపరాజు, కిరణ్, సుధాకర్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు దైవంతో సమానం

- భారతదేశంలో ప్రతిరోజు మహిళా దినోత్సవం
- మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి రమ్యానంద భారతి స్వామినీ



**తిరుపతి, మే 7 (నిఘా న్యూస్):** తిరుపతి కొత్త వీధిలో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయము నందు అమ్మవారి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవముగా జరిగాయి. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానము మేరకు మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి శ్రీ శ్రీ శ్రీ రమ్యానంద భారతి స్వామినీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి వజ్రాలతో పొదిగిన తిలకం బొట్టు, సారె సమర్పించారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ నారీ ఏవ నారాయణీ, ఆ నారాయణి నారీ రూపంలో అప్పుడప్పుడు తన రూపాన్ని మానవాళి కి దర్శనము ఇస్తూ ఉంటుంది, ఆ విధముగా కారణజన్ములుగా జన్మించినటువంటి వారే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అని వివరించారు.ప్రతి నారీ కూడా ఒక నారాయణి అంటే దేవతతో సమానమని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా సంవత్సరంలో ఒకరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారు. మన భారతదేశంలో ప్రతిరోజు ఏదో ఒక విధముగా దేవతలను ఆరాధన చేస్తుంటాము కనుక ప్రతిరోజు మనకు మహిళా దినోత్సవముతో సమానము అని అనుగ్రహభాషణ చేశారు.ఈ కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాక్ డ్రిల్ లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్

**శామీర్‌పేట, మే 7 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సైరన్ మోగ గాని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఉప్పల్ మండలంలోని మల్లాపూర్ గ్రామం మే ఫ్లవర్ గ్రాండ్ అపార్ట్మెంట్ల సముదాయంలో మార్క్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. అత్యవసర పరిస్థితులలో ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో మాకు డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసు ఫైర్ మెడికల్ హైడ్రా వివిధ శాఖల సంయుక్త సహకారంతో ఈ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఈ మాక్ డ్రిల్‌ను పరిశీలించారు.



## ఆపరేషన్ సింధూర్ పై హర్షం



ఉగ్రవాదుల నిర్మూలనే లక్ష్యంగా పాకిస్తాన్ లోని9 ఉగ్రవాద కేంద్రాలపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌పై అంబర్ పేట నియోజకవర్గం బిజెపి నాయకుడు ముకుందంగారి అనిల్ కుమార్ రెడ్డి ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, ఏ దేశంలో ఉన్నా ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేది కాదని ఆయన పేర్కొన్నారు.

– అంబర్‌పేట, మే 7(నిఘా న్యూస్):



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి శోభాయాత్రలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, గందె నవీన్, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, తదితరులు పాల్గొన్నారు.

– వరంగల్, మే 7 (నిఘా న్యూస్):

## ఈనెల 20న... దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

### సిఐటియు కన్వీనర్ దప్పు ప్రవీణ్ కుమార్



**రాజేంద్రనగర్, మే 7(నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేందుకు ఈ నెల 20న సమ్మెకు దిగుతున్నామని గండిపేట మండలం సిఐటియు కన్వీనర్ దప్పు ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొనేందుకు కార్మికులందరికీ అనుమతి ఇవ్వాలని కోరుతూ శేర్లింగంపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ మాధవికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని ప్రవీణ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్స్ ఆయాలు ఖచ్చితంగా పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి,ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలి, వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతనం 26 వేలుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సుధారాణి, జ్యోతి, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించిన శ్రీహరి గౌడ్



**దమ్మాయిగూడ, మే 7 (నిఘా న్యూస్):** దమ్మాయి మున్సిపాలిటీ పరిధిలోని టూ బి హెచ్ కె ఫేస్ టూ లో బుధవారం సాయంత్రం కూరగాయల మార్కెట్ ను అహ్మద్ గూడ డబుల్ బెడ్ రూమ్ ఫేస్ టు ప్లాట్ల ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీహరి గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ప్రజల సౌకర్యార్థం ప్రతి బుధవారం కూరగాయల మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా బెనిఫిషర్ట్స్ ఎవరైనా మార్కెట్ లో దుకాణాలు పెట్టుకోవాలని అనుకుంటే మమ్మల్ని సంప్రదించవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేష్, సాయినాథ్, రమేష్, రాజు, అరుణాచారి, శ్రీనివాస్, లక్ష్మణ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఆర్మీ జవాన్ శ్యామ్ మృతి

### నివాళులు అర్పించిన అధికారులు



**శామీర్‌పేట్, ఏప్రిల్ 7(నిఘా న్యూస్):** సైనికునిగా దేశానికి విశిష్ట సేవలందించిన ఆర్మీ జవాన్ గణపురం శ్యామ్(51) అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. తూముకుంట మున్సిపాలిటీ దేవరాయంజాల్‌కు చెందిన గణపురం శ్యామ్ ఇటీవల అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జమున మృతి చెందారు. ఆర్మీ అధికారులు, జవాన్‌లు పాల్గొని సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. అందరితో కలగొలుపుగా ఉంటు సేవలందించటంలో ముందుండే మాజీ జవాన్ శ్యామ్ మృతి పట్ల స్థానికులు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలేరు నూతన సీఐగా కొండలరావు




**ఆలేరు, మే 7 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన కొండలరావుకు ఆలేరు పోలీసులు ఘన స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్సై, కోమండ్ల రజనీకర్ రెడ్డి ఆలేరు ,ఏఎస్ఐ లోక్కుంట్ల అంజయ్య. ట్రైనీ ఎస్ఐ ఉపేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కుంభం శ్రీనివాసరావు, మహమ్మద్ గౌస్ పాషా,కానిస్టేబుల్స్ మహేష్ బాబు కిరణ్ నవీన్ మహిళా కానిస్టేబుల్స్ లావణ్య, విజయలక్ష్మి,మల్లిక. తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పోలీసుల సాయం



**మోత్కూరు, మే 7 (నిఘా న్యూస్):** మోత్కూర్ పోలీస్ స్టేషన్ లో హౌస్ కీపర్ గా పని చేస్తున్న ఇట్టబోయిన మంగమ్మ భర్త లక్ష్మయ్య అనారోగ్యంతో మరణించగా ఆమెకు మోత్కూర్ పోలీస్ సిబ్బంది బుధవారం రూ.42వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలోఎస్సై నాగరాజు, ట్రైనింగ్ ఎస్సై రాజు, ఏఎస్సై వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నర్సింహా, కానిస్టేబుల్స్ మహేష్, నవీన్, శంకర్, శ్రీను, శివ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

---



**నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ దాస్ కాబా వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనం అనంతరం, పాదాల వద్ద కేక్ కటింగ్, గుడ్డ పెల్లి లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పత్రికా ప్రకటన ద్వారా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్ తెలిపారు.**

**- ఆలేరు, మే 7 (నిఘా న్యూస్):**

---


## తాట్కూర్ గొమ్ము గ్రామాన్ని 41.15 కాంటూర్లో కలపండి

### కలెక్టర్‌ను కలిసిన కాలనీ నిర్వాసితులు



**వేలేర్‌పాడు, మే 7 (నిఘా న్యూస్):** మండలంలోని తాట్కూర్ గొమ్ము గ్రామస్తులు మ గ్రామాన్ని 41.15కాంటూర్ పరిధిలో కలిపి ముందుగా పునరావాసం కల్పించాలని కోరుతూ తాట్కూర్ గొమ్ము కాలనీ నిర్వాసితులు కలెక్టర్‌ను కలిశారు. గోదావరి వరదల వలన తమ పడుతున్న ఇబ్బందులను వారికి తెలియజేశారు. తమ గ్రామంలో 73 కుటుంబాలు ఉన్నాయని వారి పరిస్థితి అర్థం చేసుకోని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ న్యాయం చేస్తామని తెలిపారున్నారు. గ్రామసభలకు సహకరించటం వలన ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. స్పందన, అర్జా బిక్షంరావు, వలపర్ల చిట్టిబాబు, అనసూయ, కేదాసి విష్ణు, మానుపల్లి జయమ్మ, నంబూరి కనక, నిర్మల, సీత తదితరులు కలెక్టర్ ను కలిశారు.

## ఆటో ఢీ కొని వ్యక్తి మృతి



**అబ్దుల్లాపూర్‌మెట్, మే 7(నిఘా న్యూస్):** బైకుపై వెళ్తున్న వ్యక్తిని ఆటో ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, గ్రామానికి చెందిన పోతర్ల యశ్వంత్ (22), పోచంపల్లి నుండి కొత్తగూడెం ఎక్స్ రోడ్డుకు తన స్కూటీ(టీఎస్ 07 జేయు 8591)పై వస్తుండగా స్వగృహ వెంచర్ సమీపంలో ఒక టాటా మ్యాజిక్ ఆటో (ఏపి 24 టివి 1434) అపోసిట్ డైరెక్షన్ లో అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి యశ్వంత్ బైక్ ను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో యశ్వంత్ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి నుంచి... సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

### హాజరుకానున్న సిపిఎం అగ్రనేతలు ఎంఏ బేబీ, బీవి రాఘవులు



**తిరుపతి, మే 7(నిఘా న్యూస్):** తిరుపతిలో ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతాయని, సమావేశాలకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, పోలీస్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు తెలిపారు. బుధవారం వేమన విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలో పాతికేళ్ల తర్వాత రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశాలకు ప్రతి ఒక్క కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా అడుగులు వేయాలన్నారు. కానీ కూటమి ప్రభుత్వం పేద ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్పొరేట్ శక్తులకు కూటమి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నాయని ఆరోపించారు. పేదల సమస్యలను అలాగే ఉన్నాయని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం అమరావతి శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. ముఖ్యంగా విభజన హామీలు పూర్తిగా విస్మరించిందన్నారు. వెనకబడిన రాయలసీమ అభివృద్ధికి పైసా నిధులు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ప్రత్యేక హోదా గురించి మాట్లాడకుండా దాటవేయడం దారుణం అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చర్యలను ఆపి, ప్రభుత్వం నడిపించాలని కోరారు. ప్రధాన ప్రతిపక్షం వైసీపీ పార్టీ సమస్యలపై పోరాటాలు చేయడం లేదని సిపిఎం మాత్రమే ప్రజల సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తుందని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు నియోజకవర్గంలో పేదల ఇల్లు పూజ చేసిన తర్వాత కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాధ్యత రహితంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో పేదల సమస్యలు పరిష్కారం కావడం లేదని దందాలు పెరిగాయని అవినీతి విచ్చలవిడిగా ఉంటే నియంత్రించడం విఫలమైందన్నారు. రాష్ట్రంలో కోటి మందిపై కార్మికులు చాలి చాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధరలు పెరిగిన వారి సమస్యలపై పోరాటం చేపట్టాలని సిపిఎం భావిస్తుందన్నారురైతాంగం గిట్టుబాటు ధరలు లేక వ్యవసాయం తలకు మించిన భారంగా మారిందన్నారు. వ్యవసాయ కూలీలు , కౌలు రైతులు, ఎదుర్కొంటున్నారని సమస్యలపై సిపిఎం పలు సందర్భాల్లో ఆందోళన చేసామన్నారు.

### తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించాలి

తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు వెచ్చించకూడదు అని బిజెపి నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రోజుకు లక్ష మంది తిరుపతికి యాత్రికులు రాకపోకలు సాగిస్తున్నారని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినిందన్నారు. దాన్ని గురించి పట్టించుకోకుండా బిజెపి నేతలు టీటీడీ నిధులు నగర అభివృద్ధికి వాడకూడదు అని చెప్పడం మంచిది కాదన్నారు. తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించకుండా దేశంలో ఇతర ప్రాంతాల్లో కళ్యాణ మండపాల నిర్మాణం పేరుతో నిధులు మళ్లించడం అన్యాయం అన్నారు. తిరుపతిలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. ఈ సమావేశాలకు సిపిఎం అగ్ర నేతలు హాజరవుతారు 8,9, 10వ తేదీలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రం పలవల్లి రామకృష్ణారెడ్డి హాల్లో జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు టి సుబ్రమణ్యం, ఎస్ జయచంద్ర, ఆర్ లక్ష్మి, పి సాయి లక్ష్మి, మాధవ పి. వేణు గోపాల్, రవి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బీమాతో కార్యకర్తలకు ధీమా

### బీమా చెక్కు అందజేసిన మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు, మే 7 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు భరోసానిస్తున్నది. పార్టీ నిధుల నుంచి ప్రీమియం చెల్లిస్తున్నది. దురదృష్టవశాత్తూ ఎవ్వరైనా చనిపోతే అతడి కుటుంబానికి రూ.2లక్షల చొప్పున పరిహారం అందించి ఆదుకుంటున్నదని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.పెబ్బేరు మండలం కొత్త సూగురు గ్రామంలో ఇటీవల కరెంటు షాక్ కు గురై ముంత సునీత చనిపోవడం జరిగింది.ఆమెకు పార్టీ సభ్యత్వం ఉన్నందున మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి లక్షల ప్రమాద బీమా చెక్కును బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని తన భర్త ముంత రాజుకు పెబ్బేరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలే కొండంత బలం అని ఎన్నో సమావేశాల్లో పదేపదే చెప్పే బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ ఉచిత బీమా సౌకర్యం కల్పించి ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్త కుటుంబానికి రూ.2లక్షల బీమాను అందజేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్, పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, ఎద్దుల సాయినాథ్, ఎల్లారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డే రమేష్, చిట్యాల రాము, మజీద్, జూదం వెంకటేష్, హర్షవర్ధన్ రెడ్డి, సత్యారెడ్డి, నాగరాజు, కొండల్, వీరస్వామి, రాంబాబు, జయన్న, హనుమన్న, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు ఆర్యవైశ్య సంఘం కమిటీ ప్రమాణ స్వీకారం



**పెబ్బేరు, మే 7 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవరశెట్టి మహేష్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ప్రధాన కార్యదర్శిగా ఎన్. రాజశేఖర్, గౌరవ అధ్యక్షుడిగా ఇటుకూరి బుచ్చయ్య శెట్టి, ఉపాధ్యక్షులుగా డి.శంకర్, కె.విజయ్ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రటరీలుగా బి.విజయభాస్కర్, ఇ.శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీలుగా జె.హరికృష్ణ, జి.ఎనివాసులు, బి.రవి, కోశాధికారిగా ఇ.విశ్వనాథం, కమిటీ సభ్యులుగా సింహయ్య, సంబు రాఘవేందర్, సంబు శ్రీనివాసులు, నాగప్రసాద్, రాముని రాజు, చరణ్, బి.శ్రీనివాసులు, నాగరాజు, బాల్ శెట్టి, వెంకటేష్,బాలరాజులు ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా పట్టణ ఆర్యవైశ్య యూత్ సంఘం అధ్యక్షుడిగా బి.రాజేంద్రప్రసాద్ శెట్టి, జనరల్ సెక్రటరీగా పి.వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా భానుప్రకాష్, కె. నరేష్ కుమార్, అడిషనల్ సెక్రటరీలుగా శివకుమార్, కిశోర్, కె.శివ, జాయింట్ సెక్రటరీలుగా డి.శివచరణ్, డి.కార్తిక్, కోశాధికారిగా ఎల్.నరేష్, కమిటీ సభ్యులుగా ఎం. సాయివిక్రమ్, రవిప్రకాష్, సంతోష్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కమిటీ సభ్యులందరికీ పట్టణ అధ్యక్షుడు మహేష్ శాలువాలతో సన్మానం చేశారు. మహిళలు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అధ్యక్షుడిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇటుకూరి బుచ్చయ్య, కోశాధికారి రమేష్, అడిషనల్ సెక్రటరీ, కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్ బి.వెంకటేష్, పెబ్బేరు మండల ఇన్చార్జి గుబ్బ సింహయ్యల సమక్షంలో నిర్వహించారు.

# ఏ మెమోరబుల్ సెలెబ్రేషన్ పేరుతో మాతృ దినోత్సవం

### కేర్ ఆసుపత్రిలో ప్రత్యేక ఉత్సవం




**హైదరాబాద్, మే 7 (నిఘా న్యూస్):** మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ 'ఏ మామొరబుల్ సెలెబ్రేషన్' పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ వేడుకలో తల్లుల గొప్పతనాన్ని సెలబ్రేట్ చేశారు. మాతృమూర్తులు, పిల్లలు, కేర్ గివర్లు, సిబ్బంది అందరూ కలిసి ఆనందంగా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలికో లిమిటెడ్ వైస్-చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వనిత దాట్ల హాజరై, మాతృమూర్తుల శ్రమ, మమకారం, శక్తి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ సీఓఓ నిలేష్ గుప్తా, సీనియర్ ఓబ్స్టెట్రిషియన్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఎస్.వి.లక్ష్మి, సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్ శైలజ కంభంపాటి తల్లుల ఆరోగ్యం, కుటుంబాలలో వారి పాత్ర గురించి ముఖ్యంగా తెలియజేశారు. పిల్లల కోసం ఆటలు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ 'మదర్స్ హెల్త్' అనే ప్రత్యేక ఆరోగ్య ప్యాకేజ్ ను విడుదల చేసింది.

# ఆపరేషన్ సింధూర్ చారిత్రాత్మక నిర్ణయం

### పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



**మేడిపల్లి, మే 7 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్ పహల్గం ఉగ్రదాడిని తిప్పికొడుతూ భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై చేసిన ఆపరేషన్ సింధూర్ సూపర్ సక్సెస్ అయిన నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి స్పందిస్తూ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు భారత ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. భారత సైన్యం వీర, పరాక్రమాలకు ఇది నాంది అని, సుమారు 25 మంది హిందువులను లక్ష్యంగా విచక్షణారహితంగా చంపిన ఉగ్రవాదులకు, దాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ ద్వారా 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి భారత దెబ్బను పాకిస్తాన్ కి రుచి చూపించిందని అన్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి నష్టం లేకుండా మొన్న సైన్యం చేసిన ఈ ఆపరేషన్ విశ్వవ్యాప్తంగా భారత్ గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని మరోసారి చాటి చెప్పిందన్నారు. ఇదే స్ఫూర్తితో ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలని యావత్ భారత ప్రజలు ఒక్కటై భారత సైన్యానికి, భారత ప్రభుత్వానికి అండ దండగా ఉండాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఉగ్రవాదం అనే ఊసే లేకుండా చేసే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి రవి అన్నారు. అదేవిధంగా ప్రతి భారతీయుడు అప్రమత్తంగా ఉంటూ, మన భారత సైన్యానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ.. ఉగ్రదాడిలో బలైన అమరులకు మరోసారి నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు.



**పెబ్బేరు పట్టణ ఆర్య వైశ్య కమిటీ యూత్ అధ్యక్షులుగా రాజేంద్ర ప్రసాద్ శెట్టి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహేష్ శెట్టి తెలిపారు. బుధవారం ఆర్యవైశ్య సంఘం జరిగిన సమావేశంలో కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం పట్టణ యువత అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ శెట్టి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు పట్టణ నాయకులు అభినందనలు తెలిపారు.**

**- పెబ్బేరు, మే 7 (నిఘా న్యూస్):**

---

## వైభవంగా వాసవి మాత జయంతి వేడుకలు



**పెబ్బేరు, మే7 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలను బుధవారం అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు కనుల పండువగా జరిపించారు.ఉదయం 6గంటలకు అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం జరుగును. అమ్మవారి మూల విరాట్‌కు, ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారిని వెండి తొడుగుతో అందంగా అలంకరించారు. 102 గోత్రనామాలు కలిగిన హారాన్ని అమ్మవారి మెడలో వేశారు. కుంకుమార్చన, మహా మంగళహారతి, మహిళలందరరూ ఇంటి వద్ద నుంచి తీసుకొచ్చిన హారతులతో మహా మంగళ నీరాజనం ఇచ్చారు. రాత్రి 7 గంటలకు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మన ఊరు, మన భజన కార్యక్రమంలో భాగంగా అయ్యప్పస్వామి, శివ మారుతి, షిర్డీ సాయి భజన మండలుల వారితో వాసవి మాత ఆలయంలో భజన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం హారతి, తీర్థప్రసాదాలకు ఆలయ అర్చకులు భక్తులకు అందజేశారు. పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు డి. మహేష్, రాధిక దంపతులు ఆలయానికి వచ్చిన భక్తులకు అల్పాహారం వితరణ చేశారు.

## గడువులోగా... కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతి, మే 7(నిఘా న్యూస్):** స్మార్ట్ సిటీలో భాగంగా నగరంలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, స్మార్ట్ సిటీ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షితో కలసి సమావేశం నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, చైర్మన్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు అన్ని అనుమతులు మంజూరు చేశామని అన్నారు. అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు సమన్వయం చేసుకుని గడువు లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఏఈకాం ప్రతినిధులు బాలాజి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు లోకేశ్వరంలో ఎమ్మెల్యే పర్యటన



**లోకేశ్వరం, మే 7 (నిఘా న్యూస్):** మండలంలోని రైతు వేదికలో గురువారం ఉదయం 11.00 గంటలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ హాజరవుతున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు బొడికే సాయన్న, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

---



**వైశాఖమాసం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కైలాసపురం కాచారంలో ఆలేరు నియోజకవర్గ యాదాద్రి భువనగిరి జిల్లాలో వంగపల్లి డా.అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం కుంకుమార్చన పండ్లు పంపిణీ అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ చెందిన ప్రముఖ ఆర్యవైశ్య ప్రముఖులు కంశెట్టి శ్రీనివాస్, ఇంద్రకళ, సాయి తేజ, మణికుమార్ అమ్మవారికి సారె పసుపు కుంకుమ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలానికి చెందిన ఎన్ఎస్ఆర్ కనెక్షన్ జాలిగామ నాగరాజు రావు ధర్మపత్ని అరుణ ఏ సోమరాజు పార్వతి పాండురంగం రూప ఆలేరు వైశ్య సంఘం నాయకులు బీజాల విశ్వనాథం నిర్మల దంపతులు ఆలయ సేవలలో పాల్గొనేందుకు సత్కరించారు.**

**- యాదగిరిగుట్ట, మే 7 (నిఘా న్యూస్):**



# ఘనంగా జ్ఞాన వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవం

### పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మే 7(నిఘా న్యూస్):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గందంగూడలో శ్రీశ్రీశ్రీ జ్ఞాన వేంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవ పూజ కార్యక్రమాలు నిర్వహించగా, ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పూజలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందించి సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. దేవాలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శాంతి సమృద్ధికి ప్రతీక వాసవీ మాత

### మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా రెడ్డి



**బాలాపూర్, మే 7 (నిఘా న్యూస్):** ఆర్యవైశ్యుల కులదైవం వాసవీ కన్యకాపరమేశ్వరి మాత శాంతి, సమృద్ధి లకు ప్రతీక అని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. బుధవారం జిల్లెల్ గూడలో కన్యకాపరమేశ్వరీ దేవస్థానం ట్రస్ట్ ఆధ్వ ర్యంలో జరిగిన వాసవీ మాత జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రతిమను అంద జేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్య వైశ్యులు ఎక్కడ ఉన్నా దాన ధర్మాలు, సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో అగ్రభాగాన ఉంటారని అన్నారు.ఆర్యవైశ్యులను అమ్మవారు ఎల్ల పుడూ ఆర్థికంగా,ఆరోగ్యపరంగా వారిని కాపాడుతూ సమాజంలో మరెన్నో సేవలు చేయడానికి ఆశీర్వదిం చాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు పచ్చిపులుసు శ్రీరామ చంద్ర మూర్తి, ఆలయ ట్రస్ట్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, బీ ఆర్ ఎస్ అధ్యక్షులు కామేష్ రెడ్డి, శీను నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, మదారి రమేష్, సిద్దాల భరత్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ వీర రాఘవరెడ్డి, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఇరువెంటి సురేష్, కోశాధికారి వెంకటేశ్వర్లు, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ సమయంలో జాగ్రత్తలపై అవగాహన

### సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహణ



**శామీర్‌పేట, మే 7 (నిఘా న్యూస్):** శామీర్ పేట పోలీసులు యుద్ధ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహణ కార్యక్రమం బుధవారం చేపటారు. భారతదేశం పాకిస్తాన్ మధ్య నెలకొన్న ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రజల్లో అప్రమత్తతను పెంపొందించేందుకు అత్యవసర పరిస్థితులలో సురక్షితంగా ఉండేందుకు శామీర్‌పేట పోలీసులు బుధవారం సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించారు. సాయంత్రం జరిగిన ఈ డ్రిల్‌లో, సైరెన్‌లతో కూడిన పోలీసు వాహనాలు ముఖ్యమైన ప్రాంతాలలో తిరిగి అత్యవసర హెచ్చరికల శబ్దాలను అనుకరించాయి. ఈ శబ్దాలతో ప్రజలు అలాంటి పరిస్థితులలో వచ్చే హెచ్చరికల శబ్దాల పరిచయాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు పలు సూచనలు చేశారు. పవర్ స్టేషన్లు, టవర్స్ లాంటి ముఖ్యమైన జాగాలను కప్పి, లక్ష్యంగా పడకుండా చూడాలి. అదేవిధంగా, ప్రజల కోసం ప్రాథమిక ప్రథమ చికిత్స, ప్రభుత్వ బంకర్ల వాడకం, అత్యవసర పరిస్థితులలో శాంతంగా ఉండి అధికారుల సూచనలను పాటించడం ఎంత ముఖ్యమో వివరిస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజలు అధికారిక ప్రభుత్వ సమాచారం మీదనే ఆధారపడాలని, అసత్య ప్రచారాలను నివారించాలని కోరారు. ఈ సందర్భంగా శామీర్ పేట ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనాథ్ మాట్లాడుతూ అప్రమత్తత అనేది అత్యంత ముఖ్యమైనది. ఏ పరిస్థితి వచ్చినా ప్రజలకు ఏమి చేయాలో, ఎక్కడికి వెళ్లాలో, ఎలా సురక్షితంగా ఉండాలో తెలిసి ఉండేలా చేయడమే లక్ష్యం అని తెలిపారు. శామీర్‌పేట పోలీసులు ప్రజల భద్రత పట్ల తమ కట్టుబాటును పునరుద్ఘాటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సహకరించాలని, నిర్ధారణ లేని సమాచారం పంచుకోవడం నివారించాలని సూచించారు.

# అశ్వారావుపేటలో సంత వేలం



**అశ్వారావుపేట, మే 7 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట సంత వేలంపాటను బుధవారం అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కమిషనర్ కె.సుజాత అధ్యక్షతన వహించారు. వేలం పాటను పట్టణానికి చెందిన కాండ్రకోట ఉదయ్ కుమార్ ఒక లక్ష 56వేల రూపాయలకు దక్కించుకున్నారు. కట్టా రాంబాబు రూ.45,100 సంత మార్కెట్లో రెండు షాపులను దక్కించుకున్నారు. దామరిశెట్టి ఫణి రూ.73 వేలకు కొబ్బరి చెట్లను దక్కించుకున్నారు. ఏడాది పాటు సంత దుకాణాలు, రెండు షాపులు, రెండు సంవత్సరాలు పాటు కొబ్బరి చెట్లుకు వారికి హక్కులు ఉంటాయి.

# ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాల తొలగింపు



**అబ్దుల్లాపూర్‌మెట్, మే 7(నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండలం తట్టి అన్నారం గ్రామ రెవిన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నం . 117 లో అక్రమ కట్టడాలను గుర్తించి 2 కాంపౌండ్ వాల్స్ , ఒక గదిని జేసిబితో తొలగించి సుమారు 1-17 గుంటలలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలను చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కరెంటు కనెక్షన్ కోసం లంచం డిమాండ్





గోల్నాక సెక్షన్ విద్యుత్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు

- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ గోల్నాక సెక్షన్ లైన్ మెన్ సహాయకుడు
- ఏసిబి అధికారులను చూసీ పారిపోయిన అసిస్టెంట్ లైన్ మెన్ శివ మల్లేష్

**అంబర్‌పేట, మే 7(నిఘా న్యూస్):** ఇంటికి కొత్త కరెంటు కనెక్షన్ ఇవ్వడానికి లంచం డిమాండ్ చేసిన కేసులో అంబర్ పేట సబ్ స్టేషన్ అసిస్టెంట్ లైన్ లైన్ శివ మల్లేష్ సహాయకుడు పారేపల్లి సంతోష్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సహాయకుడితోపాటు అక్కడికి వచ్చిన అసిస్టెంట్ లైన్ మెన్ ఏసీబీ అధికారులను చూసి అక్కడి నుండి పరారయ్యాడు. బుధవారం రాత్రి జరిగిన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఏసీబీ అధికారుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గోల్నాక అన్నపూర్ణ నగర్ కు చెందిన ఓ ఆటో డ్రైవర్ ఇంటికి పాత మీటర్ పనిచేయక పోవడంతో లైన్మెన్ శివ మల్లేష్ కొత్త మీటర్ ను బిగించాడు. కొత్త మీటర్‌తో పాటు పాత మీటర్‌కు కూడా కనెక్షన్ ఇస్తాను అని చెప్పి ఆఫీసుకు పిలిపించుకొని 50వేలు లంచం డిమాండ్ చేశాడు. సదరు వ్యక్తి నేను పేదవాడిని ఆటోడ్రైవర్‌గా పని చేస్తున్నాను. నేను అంతగా ఇవ్వలేనని మొరపెట్టుకున్నా శివ మల్లేష్ వినిపించుకోలేదు. చివరకు 30వేలకు బేరం కుదుర్చుకున్నాడు. బుధవారం సాయంత్రం శివ మల్లేష్, మధ్యవర్తి పారిపెల్లి సంతోష్ తో డబ్బులు అలీ కేఫ్ చౌరస్తాలోని శివానంద్ హెూటల్ కు రప్పించుకొని అతనికి ఇవ్వమని చెప్పి తను బయట ఉన్నాడు. మధ్యవర్తికి డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు వలవేసి పట్టుకున్నారు. దూరం నుండి ఈ విషయాన్ని గమనించిన శివ మల్లేష్ అక్కడినుండి పరారయ్యాడు. ఏసీబీ అధికారులు విద్యుత్ కార్యాలయానికి వచ్చి తనిఖీలు నిర్వహించి పలు వస్తువులను స్వాధీనం చేసుకొని మధ్యవర్తిని అరెస్టు చేసి తీసుకెళ్లారు. శివ మల్లేష్ కోసం గాలింపు చర్యలు చేపడుతున్న ఏసీబీ అధికారి గంగసాని శ్రీధర్ తెలిపారు.

# ఎన్‌డిఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్



**విశాఖపట్నం, మే 7 (నిఘా న్యూస్):** జమ్ములోని పహల్గాం వద్ద పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత భారత్ -పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఏ క్షణంలోనైనా యుద్ధం జరిగితే పౌరులు ప్రాణాలు ఏ విధంగా కాపాడు కోవాలనే అంశంపై మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్ర హెూం శాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగానే ఏపీలో క్యాటగిరి-2 లో ఉన్న విశాఖ నగరంలో బుధవారం ఎన్డీఆర్ఎఫ్ సమక్షంలో మార్క్ డ్రిల్ నిర్వహించారు. భవనాలు కూలితే ప్రజలను ఏ విధంగా కాపాడాలని ఎన్సిసి విద్యార్థులకు కళ్ళకు కట్టినట్టు ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది చూపించారు.

# రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఏనుగు సుదర్శన్ రెడ్డి...

**ఘట్‌కేసర్, మే7, (నిఘా న్యూస్):** రైతుల ఉసురు ఊసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వమని ఘట్కేసర్ మండల మాజీ ఎంపీపీ బీజేపీ మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి వేణు సుదర్శన్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారము ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాబాద్ గ్రామంలో పర్యటించి రైతుల కష్టాలను తెల్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు విషయంలో జాప్యం చేయడం వల్ల రైతులు తీవ్ర నష్టపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్లను పూర్తిగా ఎండబెట్టిన తర్వాత కొనుగోలు లేట్ అవడంతో ఆకాల వర్షాలకు తిరిగి తడిసి ముద్దవుతున్నాయని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భూమిని చీల్చి అనేక ప్రకృతి విత్తనాలను క్రిమి కీటకాలను ఎదురుకొని పంటను పండించిన రైతన్నకు మద్దతు ధర ఏక తీవ్ర నష్టపోతున్నారని ఆయన అన్నారు. రైతుకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం ప్రతిసారి దొంగబుద్ధిని ప్రదర్శించడము ఆనవాయితీగా మారిందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతన్నల కష్టాలను తీర్చాలని వారికి మద్దతు ధర తక్షణమే చెల్లించాలని ఆయన కోరారు.



# కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి

### ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కే లేఖ రాస్తాను
### హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మే 7(నిఘా న్యూస్):** మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య 53 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ విహెచ్ ,బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ లు పాల్గొని ఎల్బి స్టేడియం ముందు దామోదరం సంజీవయ్య విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం దామోదరం సంజీవయ్య ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న దామోదర్ సంజీవయ్యకు సొంత ఇల్లు కూడా లేదన్నారు. ఆ మహనీయుడిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆనాడే ఒక నిరుపేద దళితుడిని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షుడిని చేసిందని పేర్కొన్నారు. క్రమశిక్షణ గల నాయకుడైన దామోదరం సంజీవయ్య అందరికీ ఆదర్శనీయుడన్నారు. ఆయన పేరును కర్నూలు జిల్లాకు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి లేఖ రాస్తానన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రికి లేఖ రాసి దామోదరం సంజీవయ్య పేరు పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, కైలాష్, యాదగిరి గౌడ్, గరిగంటి రమేష్, నాగభూషణం, ఆది అవినాష్, ఎస్సీ సెల్ రమేష్, మహేష్, రాజ్,ేకశవ్, మురళీకృష్ణ, ధనరాజ్ యాదవ్, శ్రీకాంత్ వికాస్, డల్లు శివ, లక్ష్మణ్, శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీహెచ్‌ఈఎల్‌లో పోతులూరి ఆరాధన దినోత్సవం



**పటాన్‌చెరు, మే 7 (నిఘా న్యూస్):** విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి బుధవారం బీహెచ్ఈఎల్ టౌన్షిప్ శ్రీ శ్రీ విశ్వకర్మ ఆలయం లోజరిగిన శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహెూత్సవంలో పాల్గొనడం జరిగింది, శ్రీ శ్రీ విశ్వకర్మ ఆలయ కమిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వెంకటేశ్వర్లు చారి, మయబ్రహ్మచారి, పాండు చారి, దేవేందర్ చారి, నవీన్ చారి, అనంతం చారి బ్రహ్మచారి, రాజ్ కుమార్ చారి, ఇతర విశ్వకర్మ మిత్రులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

### తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా

# తుద ముట్టించాల్సిందే

### సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో బాగం




**ఖమ్మం, మే 7(నిఘా న్యూస్):** పహల్గాం దాడి తర్వాత దేశంలో యుద్ధ వాతావరణం నెలకొందని సరిహద్దుల్లో ఉద్రిక్తత చోటు చేసుకుంటుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దానిని తుద ముట్టించాల్సిందేనని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం బెజవాడ రవి అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవనంలో జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ మోడీ ఆలోచనలో ఎటువంటి మార్పు లేదని ప్రజల గురించి కాకుండా సంపన్న వర్గాల గురించి మాత్రమే ఆలోచిస్తున్నారన్నారు. ముఖ్యంగా వ్యవసాయ కార్మికులకు సంబంధించి పని దినాలు తగ్గించడం, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దేశంలో నెలకొన్న ఉద్రిక్తతను మత ఉన్మాదులు అవకాశంగా తీసుకోకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతుండడంతో ప్రభుత్వం పట్ల విశ్వసనీయత సన్నగిల్లుతుందని హేమంతరావు తెలిపారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే రైతు రుణమాఫీ, రైతు భరోసా విషయంలో ప్రభుత్వం లక్ష్యం దిశగా పని చేయలేదన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే కేవలం 40 శాతం మాత్రమే రుణమాఫీ పూర్తయినట్లు తెలుస్తుందని హేమంతరావు అన్నారు.రైతు భరోసా నాలుగు ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో వేశామని చెబుతున్నప్పటికీ అది కూడా అమలు కాలేదన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో జరుగుతున్న జాప్యం రైతుల పాలిట శాపంగా మారిందని ఆయన తెలిపారు. కోతలు విధించడంతో పాటు కొనుగోళ్లలో లోపాలు ఉన్నాయని ఆయన తెలిపారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో మిల్లర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమయ్యాయని భవిష్యత్తులో ప్రతి కూల ప్రభావం చూపే అవకాశం ఉందని హేమంతరావు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు సంబం ధించి కేంద్ర ప్రభుత్వం పని దినాలను తగ్గించిందని సగాని పని దినాలు తగ్గించడం వ్యవసాయ కార్మికుల జీవ నోపాధిని దెబ్బతీయడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.రైతు బీమా,పంటల బీమా విషయంలో ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పంటల బీమా అమలు కాక పోవడం శోచనీయమన్నారు. ప్రకృతి వైపరీత్యాలు ఇతరత్రా కారణాలతో పంటలు నష్టపోవడం జరుగుతుందని బీమా వర్తించక రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారని హేమంత రావు తెలిపారు. శత వసంతాల సిపిఐ ముగింపు సభ ఖమ్మంలో జరగనుందని ఈ మహాసభకు 20 దేశాల నుంచి ప్రతినిధులు హాజరు కానున్నారన్నారు. ముగింపు సభకు ముందు మండల, జిల్లా, రాష్ట్ర జాతీయ మహాసభలు జరగనున్నాయని నిర్ణీత తేదీల్లో ఖమ్మం జిల్లాలోని అన్ని మండల మహాసభలను పూర్తి చేయాలని హేమంతరావు స్పష్టం చేశారు. కార్యక్రమాల నివేదికను జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రవేశపెట్టగా మహాసభలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com